https://epaper.dksaardyamlochaatimpu.com

E-mail: dkchaatimpu80@gmail.com RNI. NO. APTEL/2008/26737



డీకే సారథ్యంలో

చాటింపు

తెలంగాణ దిన పత్రిక

హైదరాబాద్ సంపుటి : 18 సంచిక : 20 ఎడిటర్ : పూసాల శ్రీనివాస్ శుక్రవారం,అక్టోబర్,16, 2026 పేజీలు : 8 వెల : రూ.1/-

భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం..

కీలక ప్రకటన చేసిన పీయూష్ గోయల్

- భారత్, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందంలో తొలి దశ పూర్తి -ప్రస్తుతం ఒప్పందం లీగల్ డ్రాఫ్టింగ్ దశలో ఉందన్న కేంద్ర మంత్రి- చర్చలు కొలిక్కి వస్తున్నాయన్న విదేశాంగ మంత్రి జైశంకర్- పోటీ దేశాలపై పైచేయి సాధించడమే లక్ష్యమంటున్న భారత్

న్యూఢిల్లీ,అక్టోబర్,15: భారత్-అమెరికా మధ్య దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న వాణిజ్య ఒప్పందానికి సంబంధించి కీలక పురోగతి లభించింది. ఇరు దేశాల మధ్య ప్రతిపాదిత ట్రేడ్ డీల్‌లో మొదటి దశ ఖరారైందని, ప్రస్తుతం ఇది న్యాయపరమైన ముసాయిదా (లీగల్ డ్రాఫ్టింగ్) దశలో ఉందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ వెల్లడించారు. గురువారం ఢిల్లీలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఆయన ఈ వివరాలను పంచుకున్నారు. “అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందానికి సంబంధించి తొలి విడత చర్చలు ఫలప్రదమయ్యాయి. ప్రస్తుతం దీనికి తుది మెరుగులు దిద్దుతున్నాం. చట్టపరమైన ప్రక్రియ పూర్తయిన తర్వాత, మన పోటీ దేశాలతో పోలిస్తే భారత్‌కు స్పష్టమైన ప్రయోజనాలు చేకూరేలా ఈఒప్పందాన్ని అమలు చేస్తాం” అని పీయూష్ గోయల్ వివరించారు. ఇదే విషయంపై వాణిజ్య శాఖ కార్యదర్శి రాజేశ్ అగర్వాల్‌స్పందిస్తూ, చర్చలుసానుకూల దిశలో సాగుతున్నాయని, వీలైనంత త్వరగా ఒప్పందం కొలిక్కి వస్తుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. అమెరికాలో టారిఫ్ విధానంపై మరింత స్పష్టత వచ్చిన తర్వాత ఈ ప్రక్రియ వేగవంతమవుతుందని ఆయన పేర్కొన్నారు. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ సైతం ఈ ఒప్పందంపై ఆశాభావం వ్యక్తం చేశారు. చర్చలు తుది దశకు (ల్యాండింగ్ పాయింట్) చేరుకుంటున్నాయని, ఇరు దేశాల మధ్య ఉన్న వ్యూహాత్మక భాగస్వామ్యంలో ఎలాంటి మార్పు లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ ఒప్పందం ద్వారా ఇతర దేశాలతో పోలిస్తేభారత్‌కు దక్కే అదనపు ప్రయోజనాలే కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే, అమెరికా ట్రేడ్ రిప్రజెంటేటివ్ (యూఎస్‌టీఆర్) జేమీసన్ గ్రీర్ ఇటీవల మాట్లాడుతూ, ఈ ఒప్పందాన్ని ఖరారు చేసేందుకు ఇరు దేశాలు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నప్పటికీ, ఇది వెంటనే కార్యరూపం దాల్చే అవకాశం లేదని అభిప్రాయపడ్డారు.



ఢిల్లీలో ఇంటర్నెట్ నిలిపివేతపై

సుప్రీంకోర్టుకు కేంద్రం క్షమాపణలు..

న్యూఢిల్లీ,అక్టోబర్,15: దేశ రాజధాని ఢిల్లీలో అక్టోబర్ 10న ఇంటర్నెట్ సేవలు నిలిపివేయడంపై సుప్రీంకోర్టుకు కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్‌మోహన్ క్షమాపణలు చెప్పారు. ప్రజల శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఉండేందుకు పరిమిత ప్రాంతంలో మొబైల్ ఇంటర్నెట్ సేవలను నిలిపివేసినట్లు వివరించారు. సుప్రీంకోర్టు ఆదేశాలను ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించలేదని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు ఉన్నత న్యాయస్థానానికి బేషరతుగా క్షమాపణలు చెబుతూ బుధవారం అఫిడవిట్ దాఖలు చేశారు. కాగా, ఇంటర్నెట్ నిలిపివేతపై అక్టోబర్ 11న సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది.

ఈ విషయంలో తమ గత ఆదేశాలను ఉల్లంఘించారంటూ కేంద్ర హోంశాఖ కార్యదర్శి, ఢిల్లీ పోలీస్ కమిషనర్, ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ చైర్‌పర్సన్‌కు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో హోంశాఖ కార్యదర్శి తన వివరణనునాలుగు పేజీల అఫిడవిట్ రూపంలో కోర్టుకు సమర్పించారు. ఈ సందర్భంగా ఇంటర్నెట్ సేవల నిలిపివేత మొబైల్ సెల్యులార్ డేటాకే పరిమితమైందని, వై-ఫై, బ్రాడ్‌బ్యాండ్ వంటి నాన్-సెల్యులార్ ఇంటర్నెట్ సేవలను, టెలికమ్యూనికేషన్ సేవలను నిలిపివేయలేదని ఆయన తెలిపారు. పరిస్థితి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా ఈ చర్య తీసుకున్నట్లు వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో భద్రతా నిబంధనలకు లోబడి ఇంటర్నెట్ సేవలను నిలిపివేసేందుకు అనుమతించేలా అక్టోబర్ 11న ఇచ్చిన ఆదేశాలను అవసరమైన మేరకు సవరించాలని కేంద్రం సుప్రీంకోర్టును కోరింది. కాగా, కేంద్రం సమర్పించిన వివరణపై సుప్రీంకోర్టు ఏ విధంగా స్పందిస్తుంది? అత్యవసర పరిస్థితుల్లో ఇంటర్నెట్ నిలిపివేతకు సంబంధించి ఎలాంటి మార్గదర్శకాలు వెలువడతాయి? అనే అంశాలపై ఆసక్తి నెలకొంది.



సీఎం రేవంత్ ఆదేశాల అమలు..

విద్యుత్ శాఖలో ఉన్నతాధికారి సస్పెన్షన్

- యాదాద్రి థర్మల్ ప్లాంట్ చీఫ్ ఇంజినీర్ బి.సురేశ్ సస్పెన్షన్ -విధుల్లో నిర్లక్ష్యమే చర్యలకు కారణమని టీజీ జెన్‌కో ఉత్తర్వులు- విద్యుదుత్పత్తి పెంపు పనుల్లో పర్యవేక్షణ లోపాలున్నట్లు ఆరోపణ- విద్యుత్ కోతలపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర అసంతృప్తి-ఉన్నతాధికారులపైనా చర్యలు తప్పవని సీఎం హెచ్చరిక

హైదరాబాద్,అక్టోబర్,15:తెలంగాణలో విద్యుత్ కోతలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసిన గంటల వ్యవధిలోనే ప్రభుత్వం చర్యలకు దిగింది. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించారనే ఆరోపణలతో యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (వైటీపీఎస్) స్టేజ్-1 చీఫ్ ఇంజినీర్ బి. సురేశ్‌ను సస్పెండ్ చేసింది. టీజీ జెన్‌కో సీఎండీ డాక్టర్ ఎస్.హరీశ్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. విద్యుదుత్పత్తి పెంపునకు ప్రాధాన్య పనుల ప్రణాళిక, పర్యవేక్షణ, అమలులో ఆయన తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. శాఖాపరమైన విచారణ పూర్తయ్యే వరకు సస్పెన్షన్ కొనసాగనుంది. ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో విద్యుత్ కోతలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నైనీ, మహానది బొగ్గు బ్లాకుల నుంచి బొగ్గు సరఫరా ఉన్నప్పటికీ యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లో పూర్తి సామర్థ్యంతో విద్యుదుత్పత్తి ఎందుకు జరగడం లేదని అధికారులను ప్రశ్నించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిత్తల్, టీజీ జెన్‌కో సీఎండీ ఎస్.హరీశ్‌పైనా చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పంటలు ఎండిపోకుండా వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని సీఎం ఆదేశించారు. పంట చేతికొచ్చే వరకు విద్యుత్ కోతలు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. రానున్న 20 రోజులు పంటలకు కీలకమని, విద్యుత్ కొరత కారణంగా రైతులు నష్టపోయే పరిస్థితి ఎట్టి పరిస్థితుల్లోనూ రాకూడదని అన్నారు. వ్యవసాయ విద్యుత్ డిమాండ్ అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి సరఫరా పెంచాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో లోటు వర్షపాతం, ఎల్‌నినో ప్రభావం, విద్యుత్, తాగునీటి సరఫరా పరిస్థితులపైనా సీఎం సమీక్ష నిర్వహించారు. విద్యుత్ సరఫరా మెరుగుపర్చాలని పలుమార్లు ఆదేశించినా పరిస్థితిలో మార్పు రాకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే నిర్లక్ష్యాన్ని సహించబోనని, ప్రజలకు తాను జవాబుదారీగా ఉన్నానని స్పష్టం చేశారు.



సీఈసీని రక్షించేందుకే ఇదంతా: అభిజిత్ దీప్కే

ఎన్నికల జాబితా నుంచి 13 కోట్ల ఓట్లు తొలగించారని అభిజిత్ దీప్కే విమర్శ

ప్రభుత్వానిది ‘ఒకే దేశం, ఒకే పార్టీ’ నినాదమని విమర్శలు

న్యూఢిల్లీ,అక్టోబర్,15:ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వంపై ‘కాక్రోచ్ జనతా పార్టీ’ (సీజేపీ) నేత అభిజిత్ దీప్కే సంచలన ఆరోపణలు చేశారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌ను రక్షించేందుకు ప్రధాని మోదీ ప్రభుత్వ వనరులను వాడుకుంటున్నారని ఆయన విమర్శించారు. సీఈసీ రాజీనామాను డిమాండ్ చేస్తున్న ప్రతిపక్ష నేతలు, నిరసనకారులను ప్రభుత్వం లక్ష్యంగా చేసుకుంటోందని గురువారం ఆరోపించారు. ఢిల్లీలో నటుడు ప్రకాశ్ రాజ్, మరో నేత నేహా బోరాలతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అభిజిత్ దీప్కే మాట్లాడారు. సీజేపీ నేతలు సౌరవ్ దాస్, అశుతోష్ రంకాను అరెస్ట్ చేసి తీహార్ జైలుకు పంపిన నేపథ్యంలో ఈ సమావేశం జరిగింది. “ఒక్క జ్ఞానేశ్ కుమార్‌ను కాపాడటం కోసం ఢిల్లీ యువత వీధుల్లో పోరాడుతుంటే వారిని ఈడ్చుకెళుతున్నారు. సొంత పౌరుల మీదనే ప్రభుత్వం యుద్ధం చేస్తోంది.

సీఈసీని రక్షించడానికి ఇంత రాద్ధాంతం ఎందుకు?” అని దీప్కే ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎన్నికల కమిషన్ తీరును, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను దీప్కే తీవ్రంగా తప్పుబట్టారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీఏ, ఇండియా కూటముల మధ్య ఓట్ల తేడా కేవలం 2 శాతమేనని గుర్తుచేశారు.

ఈ నేపథ్యంలో జ్ఞానేశ్ కుమార్ బీజేపీకి సహాయం చేస్తున్నారని ప్రజలు ఎందుకు అనుమానించకూడదని ప్రశ్నించారు. ఈ సవరణ ప్రక్రియలో భాగంగా ఎన్నికల కమిషన్ దేశవ్యాప్తంగా 13 కోట్ల ఓటర్ల పేర్లను తొలగించిందని దీప్కే సంచలన ఆరోపణ చేశారు. ఓటర్ల జాబితాలో చనిపోయినట్లు ప్రకటించబడిన కొందరు వ్యక్తులను తాను కలిశానని ఆయన తెలిపారు. మోదీ ప్రభుత్వం తన పూర్తి యంత్రాంగాన్ని ఉపయోగించి జ్ఞానేశ్ కుమార్‌ను కాపాడుతోందని విమర్శించారు. ప్రభుత్వం ప్రతిపాదించిన ‘ఒకే దేశం, ఒకే ఎన్నిక’ అనేది కేవలం ఒక నినాదం మాత్రమేనని, దాని వెనుక ఉన్న అసలు అజెండా ‘ఒకే దేశం, ఒకే పార్టీ’ అని దీప్కే విమర్శించారు. దమ్ముంటే దేశంలో ఎమర్జెన్సీ ప్రకటించాలని ఆయన ప్రధాని మోదీకి సవాల్ విసిరారు. అంతర్జాతీయ సమాజం ఏమనుకుంటుందోనని ప్రధాని భయపడుతున్నారా? అని ప్రశ్నించారు.

సింగరేణిపై సమాచారం లేకుండా

మాట్లాడుతున్న కేటీఆర్: మంత్రి వివేక్



హైదరాబాద్, అక్టోబర్ 15: సింగరేణి అంశంపై సమాచారం లేకుండా మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి మండిపడ్డారు. లక్ష మంది ఉద్యోగులు ఉండే సింగరేణిలో ఆ సంఖ్యను 30 వేలకు తెచ్చింది గత ప్రభుత్వమేనని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో కొత్తగా ఒక్క గని కూడా రాలేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి నచ్చ చెప్పి.. వేలంలో పాల్గొని గనులు దక్కించుకున్నామని వివరించారు. తాడిచెర్ల గనులు కూడా తమ కృషేనని చెప్పారు. గురువారం హైదరాబాద్‌లో మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. కాంగ్రెస్ హయాంలోనే సింగరేణి సంస్థ ఆదాయం పెరిగిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావే ఒప్పుకున్నరని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. చట్టాన్ని ఎలా దుర్వినియోగం చేయాలో కేటీఆర్‌కు తెలుసునన్నారు. ఉద్యమంలో కేటీఆర్ ఆస్తులు పెరిగాయని తెలిపారు. ఆయనకు వందల ఎకరాలు ఎలా వచ్చాయో విచారణ జరగాలని అన్నారు. కేసీఆర్ రైతులను కోటీశ్వరుడిని చేస్తానని చెప్పి.. కేవలం ఆయన మాత్రమే అయ్యారని వ్యంగ్యంగా పేర్కొన్నారు. ఆయన ఎలా కోటీశ్వరుడు అయ్యాడో అందరికీ చెప్పాలి కదా అని స్పష్టం చేశారు. ఫుట్‌బాల్ ఆటగాడు మెస్సీ హైదరాబాద్ పర్యటనకు రావడంలో తప్పేముందని ప్రశ్నించారు. ఆయన పర్యటనకు సింగరేణి నిధులు వినియోగించారనడంలో వాస్తవం లేదని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఫైనాన్షియల్ డిజార్డర్‌గా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మార్చారని మండిపడ్డారు. కేసీఆర్ చేసిన అప్పులకు వడ్డీ కట్టడానికే తమకు సరిపోతుందని చెప్పారు. లేబర్ బోర్డుపై వస్తున్న ఆరోపణలపై మంత్రి వివేక్ వెంకటస్వామి స్పందించారు. అందుకు విజిలెన్స్ విచారణకు ఆదేశించామని తెలిపారు. దీనిపై నివేదిక అందిన వెంటనే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రెండు నెలల్లో విచారణ పూర్తిచేయాలని ఆదేశించామన్నారు. నకిలీ సర్టిఫికెట్స్ విషయంలో కొందరిపై చర్యలు తీసుకున్నామని వివరించారు. 2018 నుంచి జరిగిన అక్రమాలపై విచారణ జరుగుతుందని మంత్రి వివేక్ వెంకట స్వామి తెలిపారు.

స్కూల్ పైకప్పు కూలి 29 మంది మృతి

పాకిస్థాన్‌లో తీవ్ర విషాదం..

పెషావర్:పాకిస్థాన్‌లో గురువారం ఘోర దుర్ఘటన చోటుచేసుకుంది. ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్ రాజధాని పెషావర్‌లోని ఒక ప్రైవేట్ పాఠశాల భవనం పైకప్పు కూలిన ఘటనలో 28 మంది చిన్నారులు, ఒక ఉపాధ్యాయురాలు సహా మొత్తం 29 మంది దుర్మరణం పాలయ్యారు. ఈ ప్రమాదంలో మరో 40 మందికి పైగా విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. పెషావర్‌లోని దిర్ కాలనీ ప్రాంతంలో ఈ హృదయవిదారక ఘటనచోటుచేసుకున్నట్లు నగర పోలీస్ చీఫ్ మియాన్ సయీద్ వెల్లడించారు. ఈ ప్రమాదానికి సంబంధించి పాఠశాల యజమానిని ఇప్పటికే పోలీసులుఅరెస్ట్ చేశారు.సమాచారం అందిన వెంటనే సహాయక బృందాలు ఘటనాస్థలికి చేరుకుని శిథిలాల కింద చిక్కుకున్న వారిని వెలికితీసే చర్యలుచేపట్టాయి. ఈ దుర్ఘటనలో ఆరుగురు బాలికలసహా 28 మంది విద్యార్థులు, ఒక మహిళా ఉపాధ్యాయురాలు ప్రాణాలు కోల్పోయారని లేడీ రీడింగ్ ఆసుపత్రి ప్రతినిధి మహమ్మద్ అసిమ్ ధృవీకరించారు.



రాజస్థాన్‌లో పాక్ డ్రోన్ ఆయుధాలు స్వాధీనం.. ఇద్దరి అరెస్ట్..

రాజస్థాన్: భారత్-పాకిస్థాన్ సరిహద్దు సమీపంలో పాక్ నుంచి డ్రోన్ ద్వారా తరలించిన ఆయుధాలు, పేలుడు పదార్థాలను రాజస్థాన్ భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. శ్రీగంగానగర్ జిల్లా రావ్లా ప్రాంతంలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించిన తనిఖీల్లో సుమారు 7.75 కిలోల పేలుడు పదార్థాలు, రెండు పిస్టళ్లు, వందల సంఖ్యలో తూటాలు లభించాయి. ఈ ఘటనకు సంబంధించి పంజాబ్‌కు చెందిన ఇద్దరు యువకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారికి పాకిస్థాన్‌కు చెందిన పలువురితో సంబంధాలు ఉన్నట్లు అనుమానిస్తున్నారు. పండుగల సమయంలో లేదా పంజాబ్ ఎన్నికలకు ముందు ఉగ్రదాడికి పాల్పడే ఉద్దేశంతో వీటిని తరలించి ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. అధికారుల వివరాల ప్రకారం..అక్టోబర్ 12 అర్ధరాత్రి సరిహద్దు అవతలి వైపు నుంచి డ్రోన్‌ద్వారా అనుమానాస్పద ప్యాకెట్లను జారవిడిచినట్లు భద్రతా సంస్థలకు సమాచారం అందింది. దీంతో రాజస్థాన్ యాంటీ నార్కోటిక్స్ టాస్క్‌ఫోర్స్ సరిహద్దు భద్రతా దళం,స్థానిక పోలీసులు సంయుక్తంగా తనిఖీలు చేపట్టారు. తొలుత ఆ ప్యాకెట్లలో మాదకద్రవ్యాలు ఉన్నాయని భావించినప్పటికీ, ఆయుధాలు,పేలుడు పదార్థాలు బయటపడ్డాయి. వాటిల్లో రెండు పిస్టళ్లు,నాలుగు మ్యాగజైన్లు, సుమారు 600 నుంచి 650తూటాలు, రిమోట్ కంట్రోల్ పరికరాలు, బ్యాటరీలు ఉన్నట్లు సమాచారం. వీటిలో ఆర్‌డీఎక్స్ లేదా ఇతర శక్తిమంతమైన పేలుడు పదార్థాలు ఉన్నాయనే అనుమానంతో అధికారులు పరీక్షలు నిర్వహించారు.

బస్తర్ పీడుతున్న వేదనకు ఆ సంఖ్యే నిదర్శనం..

-అమిత్ షా కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,అక్టోబర్,15: ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వ రథసారథిగా 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా ‘సేవ సంకల్ప్ అభియాన్’ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడించారు. ఇవాళ ఢిల్లీ నుంచి జూమ్ మీటింగ్‌లో ఛత్తీస్‌గఢ్‌లోని నక్సల్స్ బాధితులు, ఇతర దివ్యాంగులతో మాట్లాడిన ఆయన, నక్సలిజం మూలంగా వైకల్యం బారినపడిన గిరిజనులకు ఈఅభియాన్ కింద కృత్రిమ అవయవాలను అందిస్తుండటం పట్ల తీవ్ర సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ..అక్టోబర్ 5 నుంచి 7 వరకు జగదల్‌పూర్ లో నిర్వహించిన స్పెషల్ క్యాంప్ ద్వారా ఏకంగా 3,600మందికి పైగా దివ్యాంగులు లబ్ధి పొందారని అమిత్ షా తెలిపారు. కేవలం బస్తర్ర్పాం తంలోనే 1,570 మందికి పైగా బాధితులు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందారని పేర్కొన్నారు.

ఇప్పుడు ఆ సంఖ్యేబస్తర్ పడుతున్న వేదనను,బాధను స్పష్టంగా దేశానికి తెలియజేస్తో ందని అన్నారు. గత ఐదు దశాబ్దాలుగా తీవ్ర రూపం దాల్చిన నక్సలిజం వల్ల బస్తర్‌లోని నిరుపేద గిరిజనులు ఏవిధంగా దెబ్బతిన్నారో ఈ గణాంకాలే యావత్ ప్రపంచానికి చాటిచెబుతున్నాయని అమిత్ షా స్పష్టం చేశారు.



హైదరాబాద్‌లోని చైతన్యపురి, దిల్‌సుఖ్‌నగర్‌లో పీఎంజే జ్యువెలర్స్ కొత్త స్టోర్ ప్రారంభం

-అట్టహాసంగా ప్రారంభమైన ఈ కొత్త స్టోర్‌తో హైదరాబాద్‌లో బ్రాండ్ మరింత బలపడింది-

దీంతో కలిపి నాలుగు రాష్ట్రాల్లోని పీఎంజే రీటైల్ నెట్‌వర్క్ స్టోర్ల సంఖ్య 47కి చేరింది





హైదరాబాద్,(డీకే చాటింపు) అద్భుతమైన హస్తకళా నైపుణ్యానికి, కాలాతీత అందాలకు ప్రసిద్ధి చెందిన దక్షిణ భారతదేశ ప్రజలకు అత్యంత ఇష్టమైన ఫైన్ జ్యువెలరీ బ్రాండ్ అయిన పీఎంజే జ్యువెలర్స్, హైదరాబాద్‌లోని దిల్?సుఖ్‌నగర్, చైతన్యపురిలో కొత్త స్టోర్‌ను ఘనంగా ప్రారంభించినట్లు ఇవాళ ప్రకటించింది. పీఎంజే జ్యువెలర్స్ తెలంగాణ క్లస్టర్ హెడ్ దీపక్, చైతన్యపురి స్టోర్ మేనేజర్ మధన్ కుమార్ మరియు పీఎంజే జ్యువెలర్స్ కస్టమర్ల సమక్షంలో ఈ స్టోర్ ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవంతో పీఎంజే జ్యువెలర్స్ తన రిటైల్ ఉనికిని మరింత బలోపేతం చేసుకుంది. దీనితో భారతదేశంలోని నాలుగు రాష్ట్రాల్లో ఈ బ్రాండ్ స్టోర్ల సంఖ్య 47కి చేరింది. కొత్తగా డిజైన్ చేసిన ఈ స్టోర్, సాంప్రదాయ నైపుణ్యాన్ని ఆధునిక సౌందర్యంతో మిళితం చేసి, కస్టమర్లకు ఒక అద్భుతమైన ఆభరణాల కొనుగోలు అనుభవాన్ని అందిస్తోంది. ఇక్కడ హ్యాండ్‌క్రాఫ్టెడ్ జ్యువెలరీ భారీ కలెక్షన్ అందుబాటులో ఉంది. ఇందులో టెంపుల్ జ్యువెలరీ, యాంటిక్ గోల్డ్ నెక్లెస్‌లు, వడ్డాణాలు, బ్రైడల్ జ్యువెలరీ సెట్లు, హాఫ్-చీర మరియు అకేషన్-వేర్ ఆభరణాలు, డైమండ్ జ్యువెలరీతో పాటు రంగురంగుల రత్నాలతో తయారు చేసిన అలంకరణలు ఉన్నాయి. అంతేకాకుండా, కుందన్, పోల్కి, జడవు స్టైల్స్‌తో పాటు రోజువారీ ధరించే తేలికపాటి నెక్లెస్‌లు, ఇయర్‌రింగ్స్ మరియు రింగుల విస్తృత శ్రేణిని కూడా కస్టమర్‌లు పరిశీలించవచ్చు. ఈ కొత్త స్టోర్ ప్రారంభం గురించి పీఎంజే జ్యువెలర్స్ సీఈఓ కిరణ్ షిండే మాట్లాడుతూ, "చైతన్యపురిలోని మా కొత్త స్టోర్‌తో నాలుగు రాష్ట్రాల్లో పీఎంజే జ్యువెలర్స్ స్టోర్ల సంఖ్య 47కి చేరింది. గత 60 ఏళ్లుగా కాలాతీత హస్తకళా నైపుణ్యం కోసం కస్టమర్‌లు మాపై నమ్మకం ఉంచుతున్నారు. ఆ వారసత్వాన్ని మరియు వ్యక్తిగత షాపింగ్ అనుభవాన్ని దిల్?సుఖ్‌నగర్ ప్రాంత కుటుంబాలకు మరింత దగ్గర చేయడం మాకు చాలా సంతోషంగా ఉంది. మా కొత్త స్టోర్ సాంప్రదాయ కళను, ఆధునిక డిజైన్‌ను ఏకం చేస్తూ.. నాణ్యత, పారదర్శకత మరియు తరతరాలుగా కస్టమర్‌లు మా బ్రాండ్‌పై ఉంచిన నమ్మకానికి అద్దం పడుతోంది" అని తెలిపారు. ఈ సందర్భంగా పీఎంజే జ్యువెలర్స్ తెలంగాణ క్లస్టర్ హెడ్ శ్రీ దీపక్ మాట్లాడుతూ, "మా చైతన్యపురి స్టోర్ గ్రాండ్ లాంచ్‌ను ప్రకటించడం మాకు చాలా సంతోషంగా ఉంది. ప్రతి క్షణం అందాన్ని ప్రతిబింబించే కాలాతీత ఆభరణాలను రూపొందించడానికే పీఎంజే జ్యువెలర్స్ ఎప్పుడూ ప్రాధాన్యత ఇస్తుంది. మా కొత్త స్టోర్ ద్వారా వినియోగదారులకు మరింత మెరుగైన షాపింగ్ అనుభవాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. అసాధారణమైన హస్తకళా నైపుణ్యం, సమకాలీన డిజైన్‌లు మరియు తరతరాలుగా మా బ్రాండ్‌పై కస్టమర్లు ఉంచిన నమ్మకాన్ని ఇది ఒకచోట చేర్చుతుంది" అని తెలిపారు. చైతన్యపురి స్టోర్ మేనేజర్ శ్రీ మధన్ కుమార్ మాట్లాడుతూ, "మా తాజా క్రియేషన్స్‌ను కొత్త స్టోర్‌లో ఆవిష్కరిస్తున్న తరుణంలో, పీఎంజే జ్యువెలర్స్ ప్రత్యేకతను చాటే అద్భుతమైన డిజైన్‌లను పరిశీలించాల్సిందిగా మా కస్టమర్లను ఆహ్వానిస్తున్నాము. ప్రతి ఆభరణం వెనుక ఒక ప్రత్యేకమైన కథ ఉంటుంది. వివాహాలు, కుటుంబ వేడుకల నుంచి ప్రతి చిన్న మైలురాయి వరకు మా కస్టమర్ల ప్రత్యేక క్షణాల్లో భాగం కావడం మాకు ఎంతో ఆనందంగా ఉంది" అని పేర్కొన్నారు. చైతన్యపురిలో పిఎంజే జ్యువెలర్స్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన కస్టమర్లు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఆరు దశాబ్దాలకు పైగా ఉన్న ఈ బ్రాండ్ వారసత్వాన్ని, సాంప్రదాయ కళను కాపాడుతూ వస్తున్న నిబద్ధతను, కాలాతీత డిజైన్‌లను ఆధునిక సౌందర్యంతో తీర్చిదిద్దే ప్రతిభను వారు కొనియాడారు. నాణ్యత, నమ్మకం మరియు కస్టమర్లతో సార్థకమైన బంధాన్ని కొనసాగించడంలో పీఎంజే జ్యువెలర్స్ చూపుతున్న అంకితభావాన్ని ఈ కొత్త స్టోర్ ప్రతిబింబిస్తోందని వారు పేర్కొన్నారు. 60 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన పీఎంజే జ్యువెలర్స్, అత్యుత్తమ లగ్జరీ ఫైన్ జ్యువెలరీ బ్రాండ్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. శాశ్వతమైన నాణ్యత, వ్యక్తిగత సేవలు మరియు ప్రత్యేకమైన ఆభరణాలు కోరుకునే కస్టమర్లకు నిపుణుల మార్గదర్శకత్వం అందించడంలో ఇది ప్రసిద్ధి చెందింది. ఈ బ్రాండ్ విస్తృత శ్రేణితో కూడిన డైమండ్ వెడ్డింగ్ జ్యువెలరీని అందిస్తోంది. తరతరాలుగా కుటుంబాల్లో ప్రత్యేక జ్ఞాపకాలుగా నిలిచిపోయేలా ప్రతి ఆభరణాన్ని ఎంతో సూక్ష్మంగా రూపొందిస్తారు. నాణ్యత మరియు కస్టమర్ల నమ్మకానికి కట్టుబడి ఉన్న పీఎంజే జ్యువెలర్స్, తమ స్టోర్లలో డైమండ్ టెస్టింగ్ మెషీన్లను (ఐవీం) ఏర్పాటు చేయడం ద్వారా పారదర్శకతను మరింత పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీనివల్ల కస్టమర్లు డైమండ్ ఆభరణాలు కొనుగోలు చేసేటప్పుడు సరైన అవగాహనతో స్పష్టమైన నిర్ణయం తీసుకోవచ్చు. ప్రతి ఆభరణం అనుభవజ్ఞులైన కారిగర్ల (చేతివృత్తి నిపుణుల) నైపుణ్యాన్ని, అంకితభావాన్ని ప్రతిబింబిస్తుంది. ఇందులో సున్నితమైన హస్తకళా నైపుణ్యం, విశిష్టమైన డిజైన్ శైలి కలిసి ఉంటాయి. నాణ్యత, విలువ, హస్తకళా నైపుణ్యానికి సంబంధించి పీఎంజే భరోసా ప్రతి క్రియేషన్‌లోనూ కనిపిస్తుంది. సంప్రదాయాన్ని గౌరవిస్తూనే మారుతున్న కస్టమర్ల అభిరుచులకు తగినట్లుగా ఆభరణాలను రూపొందించాలన్న బ్రాండ్ నిబద్ధతను ఇది మరింత బలపరుస్తోంది. చైతన్యపురిలో ప్రారంభమైన ఈ కొత్త స్టోర్ పీఎంజే జ్యువెలర్స్ ప్రయాణంలో మరో మైలురాయిగా నిలిచింది. దీనిద్వారా ఈ బ్రాండ్‌కు చెందిన ప్రసిద్ధ కలెక్షన్లు, పర్సనలైజ్డ్ షాపింగ్ అనుభూతి దిల్?సుఖ్‌నగర్ మరియు చుట్టుపక్కల ప్రాంతాల కస్టమర్లకు మరింత చేరువయ్యాయి.

ప్రతి పేదవారికి మెరుగైన వైద్యం అందుబాటులోకి తేవడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్- ధర్మపురిలో ఆరోగ్య ఉప కేంద్రం, చిల్డ్రన్ పార్క్, ఓపెన్ జిమ్ ప్రారంభం- ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించడమే ప్రజా ప్రభుత్వ ప్రాధాన్యత





జగిత్యాల/ధర్మపురి, అక్టోబర్15,(డీకే చాటింపు): గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు, పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం, ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. గురువారం ధర్మపురిలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్‌తో కలిసి నూతన ఆరోగ్య ఉప కేంద్రం, చిల్డ్రన్ పార్క్, ఓపెన్ జిమ్, తాగునీటి పైపులైన్లను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలకు వైద్యం అందని పరిస్థితి ఉండకూడదనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ఆరోగ్య రంగంలో మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తోందన్నారు. వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లే అవసరాన్ని తగ్గించి, ప్రాథమిక వైద్య సేవలను గ్రామస్థాయిలోనే అందుబాటులోకి తీసుకువస్తున్నామని పేర్కొన్నారు. ధర్మపురిలో నూతన ఆరోగ్య ఉప కేంద్రం అందుబాటులోకి రావడంతో స్థానిక ప్రజలకు ప్రాథమిక చికిత్సలు, ఆరోగ్య పరీక్షలు, వైద్య సలహాలు మరింత చేరువవుతాయని పేర్కొన్నారు. మహిళలు, గర్భిణులు, చిన్నారులు, వృద్ధులకు సకాలంలో వైద్య సేవలు అందేలా వైద్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. వ్యాధులను ముందుగానే గుర్తించి నివారించేందుకు ప్రజలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. పిల్లల ఎదుగుదలకు పార్కులు.. ప్రజల ఆరోగ్యానికి ఓపెన్ జిమ్‌లు పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు చిల్డ్రన్ పార్కులు దోహదపడతాయని మంత్రి తెలిపారు. పిల్లలు ఆటపాటలతో ఆనందంగా గడిపేందుకు, ఆరోగ్యకరమైన వాతావరణంలో ఎదిగేందుకు పార్కులు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. పార్కులు, ఓపెన్ జిమ్‌లను పరిశుభ్రంగా, సురక్షితంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రజలు నిత్యం వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, యువతతో పాటు అన్ని వయస్సుల వారు ఓపెన్ జిమ్‌లను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. తాగునీటి సరఫరాపై నిరంతర పర్యవేక్షణ ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించడం ప్రభుత్వ ప్రాధాన్యత అని మంత్రి స్పష్టం చేశారు. తాగునీటి పైపులైన్ల ప్రారంభంతో స్థానికంగా నీటి సరఫరా మెరుగుపడుతుందని తెలిపారు. సరఫరాలో అంతరాయాలు లేకుండా, పైపులైన్ల నిర్వహణపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్యం, పారిశుద్ధ్యం, తాగునీరు, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ.. ధర్మపురిలో నూతనంగా అందుబాటులోకి వచ్చిన ఆరోగ్య ఉప కేంద్రం, చిల్డ్రన్ పార్క్, ఓపెన్ జిమ్, తాగునీటి పైపులైన్ల ద్వారా ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందుతాయని తెలిపారు. ఆరోగ్య ఉప కేంద్రంలో వైద్య సేవలు సకాలంలో అందేలా సిబ్బంది విధులు నిర్వహించాలని, గ్రామస్థులకు ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని సూచించారు. పార్క్, ఓపెన్ జిమ్‌లను పరిశుభ్రంగా నిర్వహించడంతో పాటు, తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, డీఎంహెచ్ఓ సుజాత, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దినేష్, మున్సిపల్ చైర్మన్ నాగలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మండల తహసీల్దార్, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



దుర్గమాత విగ్రహానికి పట్టువస్త్రాలు సమర్పించిన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు





క్యాతన్ పల్లి(డీకే చాటింపు): దుర్గా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంచిర్యాల జిల్లా బొక్కలగుట్ట గ్రామ సమీపంలోని చారిత్రక గాంధారిఖిల్లాపై తొలిసారిగా ఏర్పాటు చేసిన పంచలోహ దుర్గామాత విగ్రహానికి క్యాతనపల్లి మునిసిపాలిటీ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వొడ్నాల శ్రీనివాస్ కుటుంబ సమేతంగా పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలు, భక్తులతో కలిసి బోనాలతో ఊరేగింపుగా గాంధారిఖిల్లాకు చేరుకుని మైసమ్మతల్లిని దర్శించుకున్నారు.

భక్తులు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ఒడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా వొడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, రైతులకు సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు బాగా పండాలని, వారు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లభించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.సుమారు 300 సంవత్సరాల చరిత్ర కలిగిన గాంధారిఖిల్లాకు ఎంతో చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యత ఉందని, ఇక్కడ తొలిసారిగా పంచలోహ దుర్గామాత విగ్రహాన్ని ఏర్పాటు చేసి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం విశేషమని అన్నారు. ఈ ప్రాంత చారిత్రక వైభవాన్ని, ప్రకృతి అందాలను మరింతగా వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ శ్రీ గడ్డం వంశీకృష్ణ సహకారంతో గాంధారిఖిల్లాను ఎకో టూరిజం కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తే ఈ ప్రాంతానికి మరింత గుర్తింపు రావడంతో పాటు స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో క్యాతనపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ గొడిసెల సంధ్యారాణి, వైస్ చైర్‌పర్సన్ మిట్టపల్లి సరిత, 9వ వార్డు కౌన్సిలర్ భీమ మల్లేష్, 10వ వార్డు కౌన్సిలర్ వేణంక శ్రీనివాస్, బొక్కలగుట్ట గ్రామపంచాయతీ వార్డు సభ్యుడు బలికొండ కిషన్, బీఆర్ఎస్ నాయకులు రాజా రమేష్, సీపీఐ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు పొలం సత్యనారాయణ, అలుగుల శ్రీలత, అధిక సంఖ్యలో మహిళలు, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ గ్రాడ్యుయేట్స్ విభాగం ఏర్పాటు

ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కార్యాచరణ



డీకే చాటింపు ప్రతినిధి (హైదరాబాద్): గ్లోబల్ బ్రాహ్మిన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 'తెలంగాణ బ్రాహ్మణ గ్రాడ్యుయేట్స్ విభాగం'ను ఏర్పాటు చేసినట్లు ఆ సంస్థ ప్రతినిధులు తెలిపారు. రాష్ట్రంలోని బ్రాహ్మణ పట్టభద్రులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి విద్య, ఉద్యోగ, స్వయం ఉపాధి అవకాశాలను ప్రోత్సహించడంతో పాటు సామాజిక సంక్షేమం, నాయకత్వ నైపుణ్యాలు, ప్రజాస్వామ్య ప్రక్రియలపై అవగాహన కల్పించడమే ఈ విభాగం ప్రధాన లక్ష్యమని కన్వీనర్ గిరి ప్రసాద్ శర్మ, కో-కన్వీనర్ విజయ్ కుమార్, కార్యదర్శి వేదాంతి పాండే వెల్లడించారు.

ఎమ్మెల్సీ ఎన్నికలపై సమీక్ష

హైదరాబాద్ --రంగారెడ్డి --మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి సంబంధించి రాజకీయ వర్గాల్లో జరుగుతున్న పరిణామాలను పరిశీలిస్తున్నట్లు ప్రతినిధులు తెలిపారు. ముఖ్యంగా భారతీయ జనతా పార్టీ నాయకుడు ఎన్. రాంచందర్ రావు అభ్యర్థిత్వంపై ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో, అధికారిక ప్రకటన వెలువడిన అనంతరం ఎన్నికల పరిస్థితులను సమీక్షిస్తామని పేర్కొన్నారు. పట్టభద్రుల నియోజకవర్గాల్లో అర్హులైన ఓటర్ల నమోదు, ఓటరు జాబితాలో పేర్ల పరిశీలన, ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించడం, విద్యావంతుల సమస్యలపై అభ్యర్థుల వైఖరిని పరిశీలించడం వంటి అంశాలపై పట్టభద్రులతో సమగ్రంగా చర్చించనున్నట్లు తెలిపారు.నూతన విభాగం విస్తరణ, ఉచిత సభ్యత్వ నమోదు, విద్యా--ఉపాధి కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించేందుకు అక్టోబర్ 25న హైదరాబాద్‌లోని బర్కత్‌పురాలో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణలోని అర్హులైన బ్రాహ్మణ పట్టభద్రులు ఉచిత సభ్యత్వం పొందుతూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. సమావేశ సమయం, పూర్తి వేదిక వివరాలను నమోదు చేసుకున్న సభ్యులకు త్వరలోనే తెలియజేస్తామన్నారు. ఉచిత ఆన్‌లైన్ సభ్యత్వ నమోదుకు సంస్థ అధికారిక వెబ్ సైట్ ను చూడవచ్చని, ఇతర వివరాలకు సంప్రదించాల్సిన వాట్సాప్ నంబరు: 9701609689.

భారత రత్న డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం

జయంతి సందర్భంగా ఘన నివాళులు





ఎల్బీనగర్ (డీకే చాటింపు), మాజీ రాష్ట్రపతి, భారత రత్న డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా గురువారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, డాక్టర్ అబ్దుల్ కలాం గారు తన జీవితాన్ని దేశాభివృద్ధికి, శాస్త్ర సాంకేతిక రంగాల పురోగతికి అంకితం చేశారని కొనియాడారు. ముఖ్యంగా యువతలో దేశభక్తి, క్రమశిక్షణ, పట్టుదల, శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించేందుకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని యువత దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి గారు, బీజేపీ జీఎస్ఐ డివిజన్ అధ్యక్షులు ఎర్ర వినోద్ రెడ్డి, యాదగిరి గౌడ్, జనరల్ సెక్రటరీ గోపాల్ శర్మ, వైస్ ప్రెసిడెంట్ దినేష్ రెడ్డి, గిరి తదితరులు పాల్గొని డాక్టర్ అబ్దుల్ కలాం గారికి ఘన నివాళులు అర్పించారు.

అంకాపూర్ లాలన వృద్ధాశ్రమం సందర్శించిన పోలీస్ కమిషనర్



ఆర్మూర్ విలేఖరి అక్టోబర్ 15 (డీకే చాటింపు):ఆర్మూర్ మండలంలోని అంకాపూర్ లాలన వృద్ధాశ్రమాన్ని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సందర్శించారు. వృద్ధాశ్రమంలో అందుతున్న సేవలను తెలుసుకొని వారి సేవల పట్ల అభినందనలు తెలియజేశారు. వృద్ధాప్యంలో ఒంటరితనం తెలియకుండా ఆశ్రమాల్లో కలిసిమెలిసి ఉండడం ద్వారా మానసిక ఉల్లాసం పెంపొందుతుందని ఎందుకు నిదర్శనం లాల నా వృద్ధాశ్రమమని కొనియాడారు. వృద్ధులందరికీ స్వయంగా భోజనాలు వడ్డించి అనంతరం బట్టలు పంపిణీ చేశారు.ఆర్మూర్ వైసిపి టౌన్ సిఐ దళిత అధికారులు మరియు లాలన నిర్వాహకులు పాల్గొన్నారు.



డీకే చాటింపు
తెలంగాణ దిన పత్రిక
శుక్రవారం,అక్టోబర్,16, 2026

యుద్ధ అంచున ప్రపంచం

పశ్చిమాసియాలో మళ్లీ సంగ్రామ మేఘాలు కమ్ముకొంటున్నా యి. “ఆపరేషన్ ఎపిక్ ఫూరీ” పేరుతో కొనసాగుతున్న అమెరికా, ఇజ్రాయిల్ సంయుక్త సైనిక చర్యలు, వాటికి ప్రతిస్పందనగా ఇరాన్ చేసిన ప్రతిఘటన ప్రకటనలు, ఐక్యరాజ్య సమితి భద్రతామండలి అత్యవసర సమావేశం ఈ సమస్త పరిణామాలు ప్రపంచ రాజకీయ రంగాన్ని కుదిపేస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తమ దేశ రక్షణకు ముప్పు కలిగించే శక్తులను అడ్డుకోవడంలో వెనుకాడబోమని స్పష్టం చేయగా, ఇరాన్ విదేశాంగ మంత్రి హ్వాస్సేన్ అమీరాబాద్ డొల్లాహియన్ తమ దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడుకోవడంలో ఎటువంటి రాజీ ఉండదని ఘాటుగా ప్రకటించారు. మాటల స్థాయిలో ప్రారంభమైన ఈ ప్రతిస్పందనలు క్రమంగా సైనిక కదలికల రూపంలోనూ వ్యక్తమవుతున్నాయి. ఈ ఉద్రిక్తతకు ప్రధాన కారణంగా ఇరాన్ అణు కార్యక్రమాన్ని అమెరికా, ఇజ్రాయిల్ పేర్కొంటున్నాయి. 2015 సంవత్సరంలో కుదిరిన ఉమ్మడి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక ఒప్పందం ప్రకారం ఇరాన్ అణు శక్తి అభివృద్ధిని నియంత్రించేందుకు అంతర్జాతీయ పర్యవేక్షణకు అంగీకరించింది. అయితే ఆ ఒప్పందం నుంచి అమెరికా వైదొలిగిన తర్వాత అనుమానాలు మళ్లీ పెరిగాయి. ఇరాన్ యురేనియం శుద్ధీకరణ స్థాయిని పెంచుతోందన్న ఆరోపణలతో ఇజ్రాయిల్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. తమ భద్రతకు ప్రత్యక్ష ముప్పు ఏర్పడుతుందనే భావనతో ఇజ్రాయిల్ ఇరాన్‌లోని కొన్ని అణు కేంద్రాలపై గగనతల దాడులు నిర్వహి ంచినట్లు వార్తలు వెలువడ్డాయి. అమెరికా కూడా ఈ చర్యలకు మద్దతు తెలుపుతున్నదనే అభిప్రాయం బలపడుతోంది.ఇరాన్ మాత్రం తన అణు కార్యక్రమం పూర్తిగా శాంతియుత అవసరాలకేనని, విద్యుత్ ఉత్పత్తి మరియు శాస్త్రీయ పరిశోధనల కోసమేనని స్పష్టం చేస్తోంది. అంతర్జాతీయ అణుశక్తి పర్యవేక్షణ సంస్థ పర్యవేక్షణలోనే తమ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని పేర్కొంటోంది. అయితే ఇజ్రాయిల్ దృష్టిలో ఇరాన్ అణు సామర్థ్యం భవిష్యత్తులో ప్రాణాంతక ముప్పుగా మారే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో అమెరికా?ఇజ్రాయిల్ చర్యలు రక్షణాత్మక చర్యలేనని వారు వాదిస్తున్నారు.ఈ పరిణామాల నేపథ్యంలో ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి అత్యవసర సమావేశం నిర్వహించి తక్షణ సంగ్రామ విరమణకు పిలుపునిచ్చింది. చర్చల ద్వారానే సమస్య పరిష్కారం సాధ్యమని సభ్యదేశాలు అభిప్రాయ పడ్డాయి. రష్యా, చైనా వంటి దేశాలు ఈ దాడులను తీవ్రంగా ఖండించగా, యూరోపియన్ దేశాలు పరిస్థితి అదుపు తప్పకూడదని హెచ్చరించాయి. ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి శాంతి సాధనకే ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అయితే భద్రతా మండలిలో శాశ్వత సభ్యదేశాల మధ్య ఉన్న విభేదాలు ఏకాభిప్రాయ నిర్ణయానికి అడ్డంకిగా నిలుస్తున్నాయి. గల్ఫ్ ప్రాంత దేశాలు అత్యవసరంగా సమావేశ మవడం పరిస్థితి తీవ్రతను స్పష్టంగా తెలియ జేస్తోంది. సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఖతర్, కువైట్ వంటి దేశాలు తమ భూభాగం సంగ్రామ రంగంగా మారుతుందేమోనని ఆందోళన చెందుతున్నాయి. హార్ముజ్ సముద్ర మార్గం ప్రపంచ చమురు రవాణాకు కీలక జీవనాధారం. ప్రపంచ చమురు సరఫరాలో పెద్ద భాగం ఈ మార్గం ద్వారా సాగుతుందని అంచనాలు చెబుతున్నాయి. అక్కడ సైనిక ఘర్షణలు ఉద్ధృతమైతే ప్రపంచ ఇంధన సరఫరా వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింటుంది. ఇప్పటికే చమురు ధరల్లో పెరుగుదల సూచనలు కనిపిస్తున్నాయి. జర్మనీ, బ్రిటన్ వంటి దేశాలు అమెరికాకు మద్దతుగా నిలిచే అవకాశమున్నట్లు సంకేతాలు వెలువడుతున్నాయి. అయితే ప్రత్యక్ష సైనిక ప్రవేశంపై యూరోపియన్ వర్గాల్లో భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. మరోవైపు రష్యా, చైనా ఈ దాడులను ఆధిపత్య రాజకీయాల ప్రతిబింబంగా విమర్శిస్తున్నాయి. ఉక్రెయిన్ సంగ్రామం కారణంగా ఇప్పటికే పాశ్చాత్య దేశాలతో విభేదాలు ఉన్న రష్యా, ఈ సందర్భాన్ని వ్యూహాత్మకంగా వినియోగించుకునే అవకాశముంది.మూడవ ప్రపంచ సంగ్రామం సంభవిస్తుందా అన్న ప్రశ్న ఇప్పుడు గంభీరంగా వినిపిస్తోంది. ఒకవేళ అమెరికా?ఇజ్రాయిల్? యూరోపియన్ దేశాలు ఒకవైపు, ఇరాన్‌కు మద్దతుగా రష్యా?చైనా మరోవైపు నిలిస్తే ప్రపంచం రెండు శిబిరాలుగా విడిపోయే ప్రమాదం ఉంది. ఆధునిక సంగ్రామ స్వరూపం కేవలం భూయుద్ధంతో పరిమితం కాదు. క్షిపణి దాడులు, మానవ రహిత యంత్ర వాహనాల వినియోగం, సమాచార యుద్ధం, ఉపగ్రహ వ్యవస్థల విధ్వంసం, ఆర్థిక ఆంక్షలు?ఇవన్నీ సమాంతరంగా జరుగుతాయి. అణు ఆయుధాల వినియోగం అనే భయానక అంశం ప్రపంచాన్ని కుదిపేస్తోంది. అణు సంగ్రామం జరిగితే మానవజాతి, పర్యావరణం, ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు తిరుగులేని నష్టం సంభవిస్తుంది. ప్రపంచ ఇంధన మార్కెట్లపై ఈ సంగ్రామ ప్రభావం అత్యంత తీవ్రమైనదిగా ఉంటుంది.



మైసమ్మ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు

(డీకే చాటింపు, అంబర్‌పేట): హైదరాబాద్ నగరం అంబర్‌పేట్ జైస్వాల్ గార్డెన్‌లోని మైసమ్మ దేవి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాల్గవ రోజు అమ్మవారు శ్రీ అన్నపూర్ణ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. కాలనీవాసులు, పలువురు ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో అంబర్‌పేట్ మాజీ కార్పొరేటర్ పద్మా వెంకట్ రెడ్డి, గోల్నాక మాజీ కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్, అంబర్‌పేట్ అడిషనల్ డి.సి.పి. నర్సయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు చెరుకు యాదవరెడ్డి, ప్రధాన కార్యదర్శి సి.హెచ్. ఇంద్రసేన్ యాదవ్, చైర్మన్ ఎన్. రమేష్ గౌడ్, ఉపాధ్యక్షులు కె. దిలీప్ గౌడ్, కోశాధికారి పి. వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు. అలాగే చీఫ్ సలహాదారులు జి. ప్రసన్నాం జనేయులు, జి. సురేందర్, ఎ. రామగౌడ్, బి. మధుసూదన్ చారి, పి. శ్రీహరి చారిలతో పాటు కమిటీ సభ్యులు పి. రామస్వామి, కె. ఈశ్వరయ్య, కె. అశోక్ కుమార్, టి. కృష్ణవేణి కాలనీవాసులు లక్ష్మయ్య గౌడ్, ఎ.సత్యనారాయణ, చింతల శ్రీనివాస్ ముదిరాజ్, స్వామి గౌడ్, పర్వాతలు, కె. సత్యనారాయణ, శ్రీనివాస్ గౌడ్, విజయ్ బాబు, శ్రీనివాస్ గుప్తా, కె. శ్రీధర్, రాకేష్, నరేష్,రాంచందర్ రావు పాల్గొన్నారు.



15, 16 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలు



నిజామాబాద్, అక్టోబర్ 15 : స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెల 15, 16 తేదీలలో జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలు (స్పెషల్ క్యాంపెయిన్) నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఈ స్పెషల్ క్యాంపెయిన్ సందర్భంగా ప్రతి బూత్ లెవల్ అధికారి (బీఎల్ఓ) తమకు కేటాయించిన నిర్దేశిత ప్రదేశంలో అందుబాటులో ఉంటారని అన్నారు. ఓటర్లకు అవసరమైన ఫారం-6, ఫారం-7, ఫారం-8లతో పాటు ముసాయిదా ఓటరు జాబితాను అందుబాటులో ఉంచడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాల్సిన వారు ఫారం-6 ద్వారా, ఓటరు జాబితాలోని పేర్ల తొలగింపు లేదా అభ్యంతరాలకు ఫారం-7 ద్వారా, ఓటరు వివరాల్లో మార్పులు, సవరణలు, చిరునామా మార్పు వంటి వాటికి ఫారం-8 ద్వారాదరఖాస్తుచేసుకోవచ్చని సూచించారు.ప్రతి పోలింగ్ కేంద్రంలో సంబంధిత బూత్ లెవల్ అధికారులతో పాటు బూత్ లెవల్ ఏజెంట్లు కూడా అందుబాటులో ఉండాలని, ముసాయిదాఓటరుజాబితాను ఓటర్లు పరిశీలించేందుకు సహకరించాలనిసూచించారు అర్హులైన ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ముసాయిదా ఓటరు జాబితాలో తమ పేరు ఉందోలేదోపరిశీలించుకోవడం తో పాటు, అవసరమైన సవరణలు, మార్పులు లేదా కొత్తగా ఓటరు నమోదు కోసం స్పెషల్ క్యాంపెయిన్ రోజుల్లో తమ సమీపపోలింగ్ కేంద్రాన్ని సందర్శించి దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ కోరారు

కలెక్టరేట్ సముదాయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు
గౌరీ మాతకు పూజలు నిర్వహించిన కలెక్టర్ ఇలా త్రిపాటి





నిజామాబాద్, అక్టోబర్ 15 : బతుకమ్మ పండుగను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల కలెక్టరేట్ సముదాయంలో టీఎన్జీఓ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఆయా శాఖల మహిళా ఉద్యోగినులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి హాజరై ఈ ఉత్సవంలో భాగస్వాము లయ్యారు.కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ భుజంగరావుఈ వేడుకల్లో పాల్గొని గౌరీమాతకు, రంగురంగుల పూలతో ఆకట్టుకునే రీతిలో ముస్తాబు చేసిన బతుకమ్మలకు సాంప్రదాయ బద్ధంగా పూజలు చేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో అందంగా అలంకరించిన బతుకమ్మలు కనువిందు చేస్తూ, పూల పండుగ ప్రాధాన్యతను చాటాయి. బతుకమ్మ గేయాలను ఆలపిస్తూ మహిళా ఉద్యోగులు, యువతులు, మహిళలు లయబద్ధంగా బతుకమ్మ ఆటలాడుతూ ఎంతో ఉత్సాహంగా సంబరాల్లో పాల్గొన్నారు. దాండియా, కోలాటాలతో బతుకమ్మ సంబురానికి వన్నె చేకూర్చారు.సమీకృత జిల్లా కార్యాలయా ల సముదాయంలో సందడి వాతావరణం నెలకొంది. కార్యాలయ పనివేళలు ముగిసినప్పటికీ ఉద్యోగినులు ఎవరూ ఇళ్లకు వెళ్లకుండా ఎంతోహుషారుగాఉత్సవంలో పాల్గొని బతుకమ్మ వేడుక ఔన్నత్యాన్ని చాటారు. ఉత్తమ అలంకరణతో కూడిన బతుకమ్మలను ఎంపిక చేసి, బహుమతులు అందజే శారు.ఈ ఉత్సవాల్లో టీఎన్జీఓ సంఘం, రెవెన్యూ ఉద్యోగుల సంఘం ప్రతిని ధులు, మహిళ శిశు సంక్షేమ శాఖ ,డిఆర్డిఓ శాఖ, సాంస్కృతిక శాఖ వివిధ శాఖల జిల్లా అధికారులు, పెద్ద సంఖ్యలో మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

మూడవ రోజుకు చేరిన

ఎన్ఎచ్ఎం ఉద్యోగుల నిరవధిక సమ్మె

మద్దతు తెలిపిన ఎమ్మెల్యే ధన్వాల్ సూర్యనారాయణ





నిజామాబాద్ (ప్రతినిధి అక్టోబర్ 15(డీకే చాటింపు): జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నేషనల్ హెల్త్ మిషన్ ఎన్ హెచ్ ఎం లో పనిచేస్తున్న డాక్టర్లు స్టాఫ్ నర్సులు ఫార్మర్ ల్యాబ్ టెక్నీషియన్లు సబ్ స్టాప్ గత మూడు రోజులుగా నిరవేధిక సమ్మె చేస్తున్నారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని గత కొన్ని సంవత్సరాలుగా విన్నవించినప్పటికీ అధికారులు ప్రభుత్వం నిమ్మకు నీలెత్తినట్లు ఉండటంతో తప్పని పరిస్థితుల్లో సమ్మెకు దిగామని నాయకులు తెలిపారు. ఈరోజు కళ్ళకు గంతలు కట్టుకొని ప్రభుత్వం గుడ్డిదని చూపించడానికి వినూత్నంగా నిరసన తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా 17వేల మంది ఉద్యోగులు పనిచేస్తుందిగా కనీస వేతన చట్టం అమలు చేయడం లేదని మహిళలకు ప్రసూతి సెలవులు ఇవ్వడం లేదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అందించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులందర్నీ స్టేట్ హెల్త్ పరిధిలోకి తీసుకోవా లని ఉద్యోగ భద్రత కల్పించా లని నెల నెల 5వ తారీఖు లోపల వేతనాలు అందించా లని వాళ్లు డిమాండ్లు తో తో సమ్మెకుదిగినట్లుతెలిపారు . కరోనా సమయంలో ప్రాణాలు ఫణంగా పెట్టి వైద్య సేవలు అందించిన మా పట్ల ప్రభుత్వం వివక్ష చూపడం శోచనీయమని ఉద్యోగ నాయకులు డాక్టర్ కొత్తపల్లి భాస్కర్ షాదుల్లా నారాయణ సందీప్ పుష్ప ఆవేదన వ్యక్తం చేశారు.

స్తంభించిన ఆస్పత్రి సేవలు

నిజామాబాద్ జిల్లాలో పది అర్బన్ ప్రైమరీ సెంటర్లు బస్తీ దవాఖానాలు మూతపడే పరిస్థితి వచ్చింది రోగులు చిన్నారులు అవస్థలు పడుతున్నారు. బుధవారం రోజు గర్భిణీ స్త్రీలు బాలింతలు అదేవిధంగా చిన్నారులకు ఇవ్వాల్సిన టీకాలు అందక అవస్థలు పడ్డారు.

మద్దతు ప్రకటించిన స్థానిక ఎమ్మెల్యే

నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మె శిబిరానికి నిజాంబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్వాల్ సూర్యనారాయణ గురువారం విచ్చేసి మద్దతు తెలిపారు. ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరి స్తుందని ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలన్నీ బుట్ట దాఖలు చేస్తుందని దుయ్యబట్టారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు పరిష్కార దిషగా తన వంతు కృషి చేస్తానని, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.





జిల్లా చాత్తాద శ్రీ వైష్ణవ సంఘం అధ్యక్షుడిగా తిరునగరి చిన్నయ్య స్వామి



నిజామాబాద్ ప్రతినిధి అక్టోబర్ 15(డీకే చాటింపు): జిల్లా చాత్తాద శ్రీ వైష్ణవ సంఘం నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడిగా తిరునగరి చిన్నయ్య స్వామి గెలుపొందారు. ఉపాధ్యక్షులుగా ధర్మపురి వెంకటరాములు,ప్రధాన కార్యదర్శిగా తిరునగరి రాధాకృష్ణ, సహాయ కార్యదర్శిగా ఆలూరు లింబాద్రి,కోశాధికారిగా నక్షత్రం శ్రీధర్ స్వామి ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా తిరునగరి వెంకటరమణ తిరునగరి తూఫ్రాన్ పవన్ కుమార్ గోవిందుల రవికుమార్ ,మహిళా సభ్యులుగా తులసి విజయలక్ష్మి, వాణి జోషి లు విజయం సాధించారు. ఎన్నికల్లో గెలుపొందిన వీరిచే శుక్రవారం ప్రమాణ స్వీకారం జిల్లా కార్యాలయంలో ఉంటుందని కోశాధికారి శ్రీధర్ స్వామి తెలిపారు.

మస్కట్ లో ఘనపూర్ వాసి ఇబ్బందులు పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు సాయినాథ్



నిజామాబాద్ ప్రతినిధి అక్టోబర్ 25(డీకే చాటింపు): డిచ్పల్లి మండల కేంద్రంలోని ఘనపూర్ గ్రామానికి చెందిన బోశెట్టి రాంచంధర్ మస్కట్ లో అనేక ఇబ్బందులకు గురవుతున్నాడని పివైఎల్ నిజామాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు వాసరి సాయినాథ్ తెలిపారు. జగిత్యాల జిల్లాకు చెందిన ఏజెంట్ కు లక్ష రూపాయలు ఇచ్చి రాంచందర్ మస్కట్ వెళ్ళాడన్నారు.అక్కడ చెప్పిన పని, జీతం లేదు. పోయిన కొత్తలోరెండు, మూడు నెలల జీతం కంపెనీ వారు ఇచ్చారు. ప్రస్తుతం జీతం ఇవ్వక 8 నెలలు అవుతుంది. దీంతో రాంచందర్ సమస్యలు ఎదుర్కుంటున్నాడని , లక్షన్నర కడితే పాస్పోర్ట్ ఇస్తా మంటున్నారని పనికి వెళ్లకుంటే కొడుతున్నారంటూ రాంచందర్ వాపోతున్నాడని సాయినాథ్ వివరించారు. తాను పడే ఇబ్బందులు చాలా రోజుల నుండి సోషల్ మీడియాలో రాంచందర్ పోస్ట్ పెడుతున్నఎవరుస్పందించండం లేదని సాయినాథ్ తెలిపారు.నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే, ఎంపీ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోని అక్కడ ఇబ్బందులు పడుతున్న రాంచందర్ తో పాటు మన వాళ్ళని స్వదేశానికి రప్పించాలని,న్యాయం చేయాలనీ ప్రభుత్వానికి సాయినాథ్ విజ్ఞప్తి చేశారు.

మహాలక్ష్మి పార్క్ లో జై భవాని విశేష పూజలు



ఆర్మూర్ విలేఖరి అక్టోబర్ 15 (డీకే చాటింపు): మహాలక్ష్మి పార్క్ రోడ్ నెంబర్4శ్రీ లలిత పరాబట్ట రిక మండపము లో ఈరోజు దేవి నవరాత్రుల్లో భాగంగా ఘనంగా మహిళలు పూజలు నిర్వహించారు. ఉదయం 10.30 లకు కుంకుమ అర్చన, సుమంగళి పూజ సామూహికంగా జరిపారు. అమ్మవారికి పంచామృత అభిషేకం చేయడానికి మహాలక్ష్మి పార్క్, రోడ్ నెంబర్ 4, గంగస్తాన్ ఫేజ్ 2 కాలనీ వాసులు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.

బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా మద్దెర్ల శ్రీనివాస్...



బెల్లంపల్లి (డీకే చాటింపు) బిజెపి మంచిర్యాల జిల్లా కార్యాలయంలో బిజెపి ఓబీసీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బెల్లంపల్లి కి చెందిన మద్దెర్ల శ్రీనివాస్ ను నియమించారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్, ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముఖేష్ గౌడ్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు అశోక్ వర్ధన్ చేతుల మీదుగా నియామక పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పట్టి వెంకటకృష్ణ,జిల్లా కార్యదర్శి రాచర్ల సంతోష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మద్దెర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో బిజెపి ఓబీసీ మోర్చా బలోపేతానికి పనిచేస్తానని తెలిపారు.

34వ వార్డులో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ...

బెల్లంపల్లి (డీకే చాటింపు) పట్టణం లోని 34వ వార్డు హనుమాన్ బస్తీలో కౌన్సిలర్ కొక్కుల రామ్మూర్తి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెల్లంపల్లి మున్సిపల్ చైర్మన్ దావ స్వాతి రమేష్ బాబు, పేద కుటుంబాల చేతుల్లోకి రేషన్ కార్డులను అందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు బేతి శ్రావణ్ కుమార్,ఇప్ప కుమారస్వామి, పట్టణ అధ్యక్షులు బండి ప్రభాకర్ యాదవ్, నాయకులు కంకటి శ్రీనివాస్, పీక లక్ష్మణ్,?రేషన్ డీలర్ అంబాల ఓదెలు, పాల్గొన్నారు

ఎంపీ ఈటల రాజేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాథం



హైదరాబాద్, (డీకే చాటింపు) షామీర్‌పేట్: ఈరోజు అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కౌలే జగన్నాథం గారు, మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు గౌరవనీయులు శ్రీ ఈటల రాజేందర్ గారిని షామీర్‌పేట్‌లోని వారి కార్యాలయంలో మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం విశ్వబ్రాహ్మణుల సమస్యలు, సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలను ఎంపీ గారి దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా కోరిన విజ్ఞప్తులు:లిలి 1. ఉప్పల్ భగాయత్‌లో కేటాయించిన ఐదు ఎకరాల స్థలంలో విశ్వబ్రాహ్మణులందరికీ సభ్యత్వం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలి. 2. విశ్వకర్మ కార్పొరేషన్ ఏర్పాటు చేసి, సమాజ అభివృ ద్ధికి తగిన ప్రాధాన్యత కల్పించాలి. 3. 50 సంవత్సరాలు నిండిన అర్హులైన విశ్వకర్మలకు నెలకు 5,000 పింఛన్ అందించాలి. 4. తెల్ల రేషన్ కార్డులు కలిగిన అర్హులైన పేద కుటుంబాలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు మంజూరు చేయాలి.ఈ సమస్యలపై ఈటల రాజేందర్ సానుకూ లంగా స్పందించి, సంబంధిత అంశాలపై తగిన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తానని తెలియ జేశారు.ఈ సమావేశంలో పటాన్‌చెరు విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు శ్రీ కృష్ణమూర్తి గారు పాల్గొన్నారు.విశ్వకర్మ సమాజ అభ్యున్నతి, హక్కుల సాధన, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

ఎన్.హెచ్.ఏం ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

ఉద్యోగ భద్రత కల్పించాలి

-నారాయణపేట జిల్లా కేంద్రంలో మూడవరోజుకు చేరిన ఎన్.హెచ్.ఏం జేఏసి నిరవధిక సమ్మె... -ముగ్గుల రూపంలో నిరసన వ్యక్తం చేసిన మహిళ నాయకులు... -సమ్మెకు మద్దతు ప్రకటించిన బిజెపి జిల్లా అధ్యక్షులు...







నారాయణపేట,(డీకే చాటింపు): తెలంగాణ రాష్ట్రంలోని జాతీయ ఆరోగ్య మిషన్ ఎన్.హెచ్.ఏం ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం టీజీ ఎన్.హెచ్.ఏం జేఏసి ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె నారాయణపేట జిల్లాలో గురువారంతో మూడోవ రోజుకు చేరుకుంది.జిల్లా కేంద్రంలోని వివేకానంద పార్క్ వద్ద జిల్లాలోని ఎన్.హెచ్.ఏం ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా మహిళ నాయకులు తమ డిమాండ్లను ముగ్గుల రూపంలో వేసి నిరసన వ్యక్తం చేశారు.వైద్యుల నుంచి కాంటింజెంట్ వర్కర్ల వరకు వివిధ విభాగాలకు చెందిన ఉద్యోగులు ఐక్యంగా సమ్మెలో పాల్గొని తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. దశాబ్దాలుగా ప్రజలకు వైద్య సేవలందిస్తున్న ఎన్.హెచ్.ఏం ఉద్యోగులను ప్రభుత్వం ఎప్పుడు రెగ్యులరైజ్ చేస్తుంది..సమాన పనికి సమాన వేతనం ఎప్పుడు అమలు చేస్తుంది..ఉద్యోగ, ఆరోగ్య భద్రత ఎప్పుడు కల్పిస్తుంది అంటూ ఉద్యోగులు ప్రశ్నించారు. ప్రభుత్వాలు మారుతున్నా ఎన్.హెచ్.ఏం ఉ ద్యోగుల జీవితాల్లో మాత్రం ఆశించిన మార్పు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ఉద్యోగులు నేటికీ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానాల్లో అభద్రత మధ్య పనిచేయాల్సి వస్తోందని పేర్కొన్నారు.ఉద్యోగుల కుటుంబాల భవిష్యత్తుకు భరోసా కల్పించేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కోవిడ్-19 మహమ్మారి సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు సేవలందించిన ఉద్యోగులకు తగిన గుర్తింపు,ఉ ద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ముఖ్యంగా మహిళా ఉద్యోగులకు180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని,ప్రతి సంవత్సరం 5 శాతం వార్షిక ఇంక్రిమెంట్లు అమలు చేయాలని,సమాన పనికి సమాన వేతనం అందించాలని డిమాండ్ చేశారు.ఉద్యోగులతో పాటు వారి కుటుంబాలకు తగిన ఆరోగ్య భద్రత కల్పించాలన్నారు.

బిజెపి మద్దతు...

బీజేపీ పార్టీ తరపున మద్దతు ప్రకటించిన బిజెపి జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్ మాట్లాడుతూ ఉద్యోగులకు ఆరోగ్య భద్రతతో పాటు తగిన రిటైర్మెంట్ ప్రయోజనాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇతర రాష్ట్రాల్లో ఎన్.హెచ్.ఏం ఉద్యోగులకు అమలవుతున్న విధానాలను అధ్యయనం చేసి,తెలంగాణలోనూ వారికి న్యాయం జరిగేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని కోరారు.కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు సంబంధించి స్పష్టతనిస్తూ,ఉద్యోగుల రెగ్యులరైజేషన్‌పై సాధ్యాసాధ్యాలను పరిశీలించి స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో కుటుంబాలను పోషించేందుకు తగిన వేతనాలు,ఉ ద్యోగ భద్రత ఎంతో అవసరమని పేర్కొన్నారు.ప్రజారోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న ఎన్.హెచ్.ఏం ఉద్యోగుల సమస్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.బిజెపి రాష్ట్ర నాయకులు నాగురావు నామాజికి వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి రాఘవేందర్, ఎన్.హెచ్.ఎం యూనియన్ సభ్యులు డాక్టర్ నరసింహా రావు నగరి, మోనేష్ చారి,శ్రీలత,వెంకటరమణ, అనురాధ,తిరుపతి,కిరీటి, శ్వేతశ్రీ,విరోజ,చందన,పుష్ప, సరస్వతి,డీడీఎం స్నేహలత, డిఏఏం మమత తదితరులు పాల్గొన్నారు.

హ్యాండ్లూమ్ వీవర్స్ కోఆపరేటివ్

ఆస్థుల పై విచారణ చేపట్టాలి



జనగామ/బచ్చన్నపేట అక్టోబర్ 15 డీకే చాటింపు జిల్లా ప్రతినిధి జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రం లోని మార్కండేయ హ్యాండ్లూమ్ వీవర్స్ కోఆపరేటివ్ ప్రొడక్షన్ అండ్ సేల్స్ సొసైటీకి చెందిన భవనం,విద్యుత్ కనెక్షన్ వ్యక్తిగత పేరుతో ఉండటంపై విచారణ జరిపి వాటిని వెంటనే సొసైటీ పేరున మార్చాలని సొసైటీ డైరెక్టర్ కొండ రామచంద్రం (రాము) జనగామ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ మేరకు ఆయన గురువారం మాట్లాడుతూ సొసైటీ భవనం, విద్యుత్ కనెక్షన్ చైర్మన్ వేముల బాలరాజు వ్యక్తి గత పేరుపై ఉన్నాయని, సొసైటీ నిధుల నుంచి విద్యుత్ బిల్లులు,నిర్వహణ ఖర్చులు చెల్లిస్తున్నారా అనే అంశంపై క్యాష్‌బుక్, లెడ్జర్, బ్యాంకు స్టేట్‌మెంట్లు, చెల్లింపు రసీదులను తనిఖీ చేయాలని కోరారు.గ్రామపంచాయతీ,విద్యుత్ శాఖ రికార్డులను పరిశీలించి సొసైటీ పేరున మార్చడంతో పాటు,హ్యాండ్లూమ్స్ మరియు సహకార శాఖల ద్వారా సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, విచారణ పూర్తయ్యే వరకు రికార్డుల్లో అక్రమ మార్పులు జరగకుండా చూడాలని కలెక్టర్ కు వినతిపత్రాన్ని అందించినట్లు వివరించారు.

51 వేల గాజులు ,కమలా పుష్పాలతో

వివిధ రకాలుగా దేవి మాత అలంకారాలు







నిజామాబాద్ ప్రతినిధి అక్టోబర్ 15(డీకే చాటింపు): దేవీ శరన్నవరాత్రులు ఉత్సవాలు వివిధ రకాల అలంకరణలతో భక్తిశ్రద్ధలతో పూజలు హోమాలు నిర్వహిస్తున్నారు. బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండల కేంద్రంలో సార్వజనిక్ దేవి మాత రజతోత్సవ ఉత్సవాల్లో భాగంగా 51 వేల గాజులతో రమ ,సోనీ, సంధ్యారాణి అమ్మలు, గ్రామ మహిళలు సామూహికంగా కలిసి అలంకరించారు. నిత్య పూజలు హోమాలు విజయ్ మహారాజ్, వారద్ కుమార్ వేదాంత కృష్ణ ఘనపాటి రాజు మహారాజ్ లా ఆధ్వర్యంలో ఘనంగా చేస్తున్నారు. ప్రతిరోజు ఉదయం అన్నదానం సాయంత్రం అల్పాహారం దాతలు ఏర్పాటు చేస్తున్నారు. నిజామాబాద్ నగరంలోని గంగస్థాన్ మహాలక్ష్మి ఆలయంలో కమలా పుష్పాలతో రాకేష్ పంతులు, ప్రకాష్ శర్మ పంతులు, తాటి సాధన సత్యం దంపతులు దేవి మాతకు అలంకరించారు. సింహవాయిని మాత ఉత్సవాలలో భాగంగా గంగస్థాన్ రోడ్ నెంబర్ 6 పార్కులో సింహవాహిని యూత్ వెల్ఫేర్ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం అన్నదానం ఏర్పాటు చేశారు. గాజులు పెట్ లోని శ్రీ కాత్యాయనీ దేవి నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం పెద్ద ఎత్తున చేస్తున్నారు. ఉత్తర తిరుపతి క్షేత్రంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శు క్రవారం చండీ హోమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సంపత్ కుమార్ తెలిపారు. కోటగిరి లోని శ్రీ రేణుక దేవి శరన్నవరాత్రి ఉత్సవాల లో భాగంగా 500 మంది విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 2 రోజులు శత చండీ యాగం శ్రీ సార్వజనిక్ దేవీ నవరాత్రి ఉత్సవాల కమిటీ కోటగిరి ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు శత చండీయాగం నిర్వహిస్తున్నట్లు నిర్వాహ కులు తెలిపారు. బ్రహ్మశ్రీ నాగనాథ్ శాస్త్రి గారి ఆశీర్వాదంతో,వేదపండితు లు ఘనపాటీలతో నిర్వహిస్తు న్నట్లు వివరించారు.

ఎన్నో ఏళ్ల పోరాటం..

రైతుల త్యాగాల ఫలితమే జయమ్మ రిజర్వాయర్

-జయమ్మ రిజర్వాయర్ నిర్మాణంతో నారాయణపేట ప్రాంతం సస్యశ్యామలం... -డిసిసి మాజీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి... -చిట్టెం నర్సిరెడ్డికి ఈ ప్రాజెక్టు అంకితం... -భూములు కోల్పోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా కృషి చేస్తాం... -ప్రాజెక్టు కోసం భూములు ఇచ్చిన రైతుల త్యాగాలను మరువం... -జయమ్మ రిజర్వాయర్ నిర్మాణ పనులకు భూమి పూజ...



నారాయణపేట,(డీకే చాటింపు): మక్తల్-నారాయణపేట-కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకంలో భాగంగా నారాయణపేట మండలం పేరపల్ల గ్రామ జయమ్మ చెరువులో జయమ్మ రిజర్వాయర్ నిర్మాణ పనులకు గురువారం నారాయణపేట జిల్లా డిసీసీ మాజీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి,జిల్లా ఆడిషనల్ కలెక్టర్ శ్రీను, ఇరిగేషన్ శాఖ ఎస్.ఈ సత్యనారాయణ రైతులతో కలసి భూమిపూజ నిర్వహించారు. ఆ గ్రామ సర్పంచ్ ఆంజనేయులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రైతులను ఉద్దేశించి డీసీసీ మాజీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ జయమ్మ రిజర్వాయర్ ఈ ప్రాంత ప్రజల చిరకాల స్వప్నమని, ఎన్నో ఏళ్ల పోరాటం,రైతుల త్యాగాలఫలి తంగాఈ రోజు నిర్మాణ పనులు ప్రారంభమవుతు న్నా యని అన్నారు.

నాలుగు దశాబ్దాల పోరాటానికి ఫలితం

జయమ్మ చెరువును రిజర్వాయర్ గా మార్చాడానికి కోసం ఎన్నో కష్టాలు, అవమానాలు, ఆటంకాలను ఎదుర్కొంటూ పోరాటం సాగించామని కుంభం శివకుమార్ రెడ్డి తెలిపారు.ఆరోజు అధికారంలో ఉన్న కొందరు అవగాహన లేకుండా జయమ్మ చెరువు గురించి మాట్లాడారని,అభివృద్ధి చేయడం చేతకాక, రాజకీయాలు చేశారని ఆరోజే ఒక్క అవకాశం వస్తే ఈ ప్రాంతానికి సాగునీరు తీసుకొచ్చి ఎలా అభివృద్ధి చేయాలో చేసి చూపిస్తామని ఆరోజు చెప్పిన మాట ప్రకారం ఈరోజు ప్రాజెక్టు రిజర్వాయర్ నిర్మాణం చేపట్టామన్నారు.

రాజకీయాల్లో ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా పట్టించుకోకుండా ఈ ప్రాంత అభివృద్ధి,ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. దివంగత నర్సిరెడ్డి ఆశయ సాధనకు ఈ ప్రాజెక్టును అంకితం చేస్తున్నానని భావోద్వేగంతో ప్రకటించారు.

సీఎంకు కృతజ్ఞతలు

మక్తల్-నారాయణపేట-

కొడంగల్ సాగునీటి ప్రాజెక్టు మంజూరులో,వేగవంతంగా నిర్మాణ పనులు ముందుకు సాగేందుకు సీఎం రేవంత్ రెడ్డి సహకారం అందించారని పేర్కొంటూ,ప్రాజెక్టుకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు,గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లింపులు, నిర్వాసిత రైతులకు ఎకరాకు రూ.20 లక్షల పరిహారం పెంపు వంటి అంశాలను ప్రస్తావించారు.ఈ ప్రాంత ప్రజల తరపున సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రాజెక్టు పనులకు ఎలాంటి ఆటంకాలు ఎదురైనా వాటిని అధిగమించి నిర్మాణాన్ని పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.

భూములు కోల్పోయిన రైతుల త్యాగాలను గౌరవిస్తాం

రిజర్వాయర్ కోసం భూములు అందించిన రైతుల త్యాగాలను మరువమని, వారిని గౌరవిస్తామని కుంభం శివకుమార్ రెడ్డి అన్నారు.ప్రతి రైతుకు న్యాయం జరిగేలా సంబంధిత అధికారులతో మాట్లాడుతున్నామని తెలిపారు.రైతుల భూముల్లో ఉన్న బావులు,బోర్లు,చెట్లు, షెడ్లు తదితర ఆస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హత కలిగిన ప్రతి ఒక్కటి నమోదు చేయాలని అధికారులను కోరారు. పరిహారం విషయంలో ఏ రైతుకూ అన్యాయం జరగకూడదని స్పష్టం చేశారు.భూములు కోల్పోయిన కుటుంబాలు తమ జీవనాధారాన్ని కోల్పోయి ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. రైతులు తనపై,ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డిపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటమని ఈ ప్రాంత ప్రజల సంక్షేమం కోసం విద్యా,వైద్య రంగాలకు వందల కోట్ల అభివృద్ధి నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పనులు చేపడుతున్నామని,తమ చివరి శ్వాస వరకు ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి కోసం కట్టుబడి పని చేస్తామని హామీ ఇచ్చారు.

రైతుల సహకారంతో ప్రాజెక్టు విజయవంతం కావాలి

ప్రాజెక్టు నిర్మాణానికి భూములు అందించిన రైతులకు,గ్రామ సర్పంచ్ అంజనేయులుకు,ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులకు, ప్రజాప్రతినిధులకు,కార్యక్రమ నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికీ'కుంభం' ధన్యవాదాలు తెలిపారు. జయమ్మ రిజర్వాయర్ నిర్మాణ పనులు విజయవంతంగా పూర్తయి, నారాయణపేట ప్రాంతం సస్యశ్యామలంగా మారాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు,రెవిన్యూ అధికారులు,ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి కార్యక్రమాల కోసం అధికారులకు వినతి

జయేశ్ రంజన్, కర్ణన్‌లను కలిసిన మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే



మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా(డీకే చాటింపు): మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గురువారం మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ విభాగం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్‌ని, గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) కమిషనర్ ఆర్వీ కర్ణన్‌లను కలిశారు. తన నియోజకవర్గంలోని అభివృద్ధి కార్యక్రమా లకు సహకరించాలని కోరారు. ఈ మేరకు వినతిపత్రాలను అందజేశారు. ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్‌లోని బండ చెరువు అభివృద్ధి, మౌలాలి డివిజన్‌లోని భరత్ నగర్‌లో స్విమ్మింగ్ పూల్ నిర్మాణం, నేరేడ్‌మెట్ డివిజన్‌లోని డిఫెన్స్ కాలనీలో క్రీడా సౌకర్యాల అభివృద్ధి, ఆర్‌కే పురంలో ఇండోర్ స్టేడియం నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రతిపాదనలపై జయేష్ రంజన్ సానుకూలంగా స్పందించి తన మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు. ఆర్వీ కర్ణన్‌ని ఆయన కార్యాలయంలో కలిసి ఏకలవ్య నగర్‌లోని యూపీహెచ్సీ(అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్) అభివృద్ధికి, తద్వారా స్థానికులకు ఆరోగ్య సేవలు మరింత మెరుగ్గా అందేలా చూడటానికి అవసరమైన నిధులను విడుదల చేయాలని కోరినట్లు చెప్పారు.

వాల్యూపిచ్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు... పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి రమేష్...



బెల్లంపల్లి (డీకే చాటింపు)పట్టణంలోని నేచర్ నెస్ట్ లో వాల్యూపిచ్ సాఫ్ట్వేర్ కంపెనీ డైరెక్టర్ మృదుల కిరణ్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మహిళలతో కలిసి బతుకమ్మ అట ఆడారు. ఇలాంటి వేడుకలు సంస్కృతి, సంప్రదాయాలకు ఎంతో విలువలు వుంటాయని అన్నారు. ఇంత మంచి కార్యక్రమం ఏర్పాటు చేసిన వాల్యూపిచ్ డైరెక్టర్ మృదుల కిరణ్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కౌన్సిలర్లు, కంపెనీ ప్రతినిధులు, మహిళలు, పాల్గొన్నారు

ప్రపంచ మనుగడకు సవాలేగా ట్రంప్..

అమెరికా ఇతర దేశాల మీద దాడిచేస్తే...కారణాలు ఉంటాయి. కానీ ఇతర దేశాలు దాడి చేస్తే అది తప్పంటాడు. ఎవరి కారణాలు వారికి ఉంటాయి. అయితే ట్రంప్ రెండోసారి అధ్యక్షుడు అయ్యాక టెంపరితనం పెరిగింది. ప్రపంచంలో పెద్దన్న పాత్ర పోషించాలని చూస్తున్నారు. సామ్రాజ్యవాద విస్తరణ కాంక్ష కనిపిస్తోంది. తన కనుసన్నల్లో అన్ని దేశాలు నడవాలన్న నిరంకుశ రాజరికం కనిపిస్తోంది. ఏ దేశం కూడా తన కనుసన్నల్లోనే నడవాలను హుంకరిస్తున్నారు. పన్నుల టారిఫ్‌లతో విరుచుకు పడుతున్నారు. మొత్తంగా రెండురకాలుగా ట్రంప్ ప్రపంచాన్ని గిప్పిల్లో పెట్టుకోవాలని చూస్తున్నారు. చెప్పినట్లు వింటే టారిఫ్‌ల బాదుడు ఉండదు. చెప్పినట్లు వినకుంటే టారిఫ్‌లు విధిస్తున్నారు. ఈ క్రమంలో చైనా,భారత్ వంటి దేశాలపై పన్నులతో విరుచుకు పడుతున్నారు. ఇలా కాని పక్షంలో బడిత ఉన్నోడిదే బర్రె అనే సామెతలో వెనిజువెలా లాంటి దేశాలపై సైనిక దాడికి దిగుతున్నాడు. ఇప్పటికే ఇరాన్, ఖతార్, సిరియాలపై విరుచుకుపడి బాంబులు వేశారు. వెనెజువెలాను తామే పాలిస్తామని చెప్పడం ఏరకమైన న్యాయం అన్నది అర్థం కాదు సందేహాలు వస్తున్నాయి. అలా అయితే మన దేశం నుంచి విడిపోయిన పాక్, బంగ్లా దేశ్‌లపై మనం కూడా దాడి చేసి భారత్‌లో కలిపేసుకుని, అఖండ భారత్ కలను సాకారం చేసుకోవచ్చు. అందుకు కొన్నిదేశాల మద్దతు అంటే, అమెరికాను ఎదిరించే దేశాల మద్దతు కూడగడితే చాలన్నమాట. భారత్‌లో ఉగ్రవాదులను ఉసిగొల్పుతున్న పాక్‌కు బుద్ధి చెప్పేందుకు దాడి చేస్తే అడ్డుకోవాలని ట్రంప్ చూశారు.

తెరపైకి ఎండ్రిన్ పార్టీ



హైదరాబాద్, : దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న కాక్రోచ్ జనతా పార్టీ ఉద్యమ స్ఫూర్తి తెలంగాణ నిరుద్యోగ యువతను తట్టిలేపుతోంది. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి, రాజకీయ హామీల ఉల్లంఘనకు నిరసనగా తెలంగాణ నిరుద్యోగ జేఏసీ, పోలీస్ జేఏసీ నేతలు ఏకమై 'తెలంగాణ ఎండ్రిన్ పార్టీ' పేరుతో కొత్త రాజకీయ వేదికను ప్రకటించారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ సమస్యల సమగ్ర పరిష్కారమే అజెండాగా రూపుదిద్దుకున్న ఈ నిర్ణయం, ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపుతోంది.ఈ సంచలనాత్మక నిర్ణయానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల చేసిన వివాదాస్పద వ్యాఖ్యలే ప్రధాన కారణమని నిరుద్యోగ నాయకులు స్పష్టం చేశారు. "మీరు ఒర్లినా, పొర్లుదండాలు పెట్టినా.. ఎండ్రిన్ తాగి బావిలో దూకినా పోలీస్ ఉద్యోగాలు పెంచడం సాధ్యం కాదు" అంటూ సీఎం చేసిన కామెంట్స్ నిరుద్యోగుల్లో తీవ్ర ఆగ్రహాన్ని రగిల్చాయి. దశాబ్దాలుగా ఉద్యోగాల కోసం నిరీక్షిస్తున్న యువత ఆవేదనను ఎద్దేవా చేసేలా ఉన్న ఈ వ్యాఖ్యలకు నిరసనగానే, ఆ పదాలనే ప్రత్యర్థులపై వ్యంగ్యాస్త్రంగా మలచి 'తెలంగాణ ఎండ్రిన్ పార్టీ'కి పురుడుపోశారు. ప్రజాస్వామ్యయుతంగా తమ గొంతును చట్టసభలు, రాజకీయ వేదికలపై వినిపించడమే ఈ నూతన వేదిక లక్ష్యమని ప్రతినిధులు వెల్లడించారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందు పలు డిమాండ్లను కూడా పెట్టారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2 లక్షల ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి ఏటా పారదర్శకంగా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి, నిర్దేశిత గడువులోగా నియామక ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. అర్హులైన యువత కోసం 20 వేల పోలీస్ కానిస్టేబుల్ పోస్టులతో కొత్త నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. వెంటనే మెగా డీఎస్సీ నిర్వహించి టీచర్ పోస్టులను నింపాలన్నారు. గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్ -3, గ్రూప్-4 నియామక ప్రక్రియను ఎలాంటి చట్టపరమైన అడ్డంకులు లేకుండా పారదర్శకంగా వేగవంతం చేయాని డిమాండ్ చేశారు.పార్టీ నమోదు ప్రక్రియను వారం రోజుల్లో కేంద్ర ఎన్నికల కమిషన్ వద్ద పూ ర్తి చేస్తామని జేఏసీ నాయకులు స్పష్టం చేశారు. అనంతరం తెలంగాణ ఉద్యమాల పురిటిగడ్డ అయిన ఉమ్మడి నల్గొండ జిల్లా సూర్యాపేటలో భారీ ఆవిర్భావ సభను నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

విప్లవ పోరాటాల ప్రతీక మారోజు వీరన్న స్థూపం వద్ద తెలంగాణ ఎండ్రిన్ పార్టీ అధికారిక లోగోను ఆవిష్కరించి తొలి బహిరంగ సభ ద్వారా తమ బలాన్ని చాటుకోనున్నారు.ఇక్కడ ప్రధానంగా ప్రస్తావించాల్సిన రాజకీయం మరొకటి ఉంది. జాతీయ స్థాయిలో వెలిసిన కాక్రోచ్ జనతా పార్టీ ఉద్యమానికి కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి బహిరంగంగా పూర్తి మద్దతు పలికారు. యువత భాగస్వామ్యాన్ని పెంచేందుకు 21 ఏళ్లకే చట్టసభల్లోకి అడుగుపెట్టేలా వయోపరిమితిని సడలించాలని కాంగ్రెస్ గళమెత్తి సర్వత్రా ప్రశంసలు అందుకుంది. కానీ, సొంత రాష్ట్రంలో గత 50 రోజులుగా నిరుద్యోగులు రోడ్డెక్కి పోరాడుతున్నా, వారి సమస్యలను పట్టించుకోకపోవడంపై జేఏసీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

జాతీయ స్థాయిలో ప్రజాస్వామ్య హక్కులు మాట్లాడే కాంగ్రెస్, స్థానికంగా నిరుద్యోగుల ఆవేదనను తృణీకరించడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శిస్తున్నారుకాక్రోచ్ జనతా పార్టీ బాటలోనే 'తెలంగాణ ఎండ్రిన్ పార్టీ' ఆవిర్భవించడం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఊహించని పెద్ద రాజకీయ తలనొప్పిగా మారింది. నిరుద్యోగుల తిరుగుబాటు కేవలం సోషల్ మీడియాకే పరిమితం కాకుండా, ఎన్నికల క్షేత్రంలో ఓటు బ్యాంకును శాసించే స్థాయికి చేరితే అది అధికార కాంగ్రెస్‌కు సవాలుగా మారడం ఖాయం. ఇప్పటికైనా రేవంత్ ప్రభుత్వం మొండివైఖరి వీడి నిరుద్యోగుల సమగ్ర డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే, రాబోయే రోజుల్లో ఈ 'ఎండ్రిన్' ఉద్యమ సెగలు రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉ ద్ధృతం కావడం ఖాయంగా కనిపిస్తోంది.

బీజేపికి పీకే భయం..?!



పాట్నా, : ఎన్నికల వ్యూహకర్తగా ప్రశాంత్ కిషోర్ కు పేరు ఉంది. కష్ట సమయాలలో వ్యూహాలు రచించి వాటిని అమలు చేసే వ్యక్తిగా ఆయన అందరికీ సుపరిచితుడే. ప్రశాంత్ కిషోర్ ఎన్నికల వ్యూహకర్త ఉద్యోగాన్ని పక్కన పెట్టి.. బీహార్ ఎన్నికల్లో పోటీ చేశారు. అయితే ఆయనకు ఒక్క సీట్ కూడా రాలేదు. కనీసం చెప్పుకోదగిన స్థాయిలో ఓట్లు కూడా రాలేదు. దీంతో ప్రశాంత్ కిషోర్ స్ట్రాటజీ కేవలం కొంత పరిధికి మాత్రమే పరిమితం తేలిపోయిందిప్రశాంత్ కిషోర్ ప్రస్తుతం కొన్ని రాజకీయ పార్టీలకు పనిచేస్తున్నారు. సైలెంట్ గా వర్క్ మొదలుపెట్టారు. అయితే ప్రశాంత్ కిషోర్ గురించి ఇప్పుడు మరోసారి జాతీయ మీడియాలో చర్చ మొదలైంది.. ముఖ్యంగా బీహార్ రాష్ట్రంలో అధికార భారతీయ జనతా పార్టీకి ప్రశాంత్ కిషోర్ వ్యవహార శైలి పంటి కింద రాయిలాగా మారింది.బీహార్ లోని బంకిపూర్ అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రస్తుతం ఉపయోగ జరుగుతుంది. ఈ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీకి కంచుకోట లాగా ఉంది. ఈ నియోజకవర్గంలో పోటీ చేసిన నితిన్ నబీన్ రాజ్యసభకు వెళ్లిపోయారు. ఆయన భారతీయ జనతా పార్టీకి జాతీయ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. దీంతో ఈ నియోజకవర్గంలో ఉప ఎన్నిక వచ్చింది.ఈ నియోజకవర్గంలో జరిగే ఉప ఎన్నికల్లో ప్రశాంత్ కిషోర్ పోటీ చేస్తున్నారు. ఎలాగైనా ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టాలని బలంగా నిర్ణయించుకున్నారు.

ప్రచారాన్ని కూడా ముమ్మరంగా మొదలుపెట్టారు. ఈ నియోజకవర్గంలో నిశ్శబ్ద ఓటర్లను ప్రశాంత్ కిషోర్ నమ్ముకున్నారు. యువతను కూడా ఆకర్షిస్తున్నారు. నీట్ పేపర్ లీకేజీ గురించి పదే పదే ప్రస్తావిస్తున్నారు. ప్రజల్లో ఉన్న నిశ్శబ్దమైన ఆగ్రహాన్ని తనకు అనుకూలంగా మార్చుకోవాలని ప్రశాంత్ కిషోర్ గట్టి పట్టుదలతో ఉన్నారు.ఈ ఉప ఎన్నికను భారతీయ జనతా పార్టీ ఏమాత్రం సులభంగా తీసుకోవడం లేదు. పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నవీన్ సొంత సెగ్మెంట్ కావడంతో.. బిజెపి ఇక్కడ ఎలాగైనా గెలవాలని భావిస్తుంది. పైగా ఇక్కడ నీరజ్ కుమార్ అనే యువ నాయకుడిని పోటీలో పెట్టింది. కేవలం నితిన్ మాత్రమే కాకుండా బీహార్ ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి.. కీలక నాయకులు రవిశంకర్ ప్రసాద్.. మనోజ్ తివారి.. పవన్ సింగ్.. చిరాగ్ పాశ్వాన్ వంటి వారంతా ఎన్నికల ప్రచారంలో ముందు వరుసలో ఉన్నారు. వీరంతా కూడా బిజెపి అభ్యర్థి కోసం గట్టిగా కృషి చేస్తున్నారు.అటు ప్రశాంత్ కిషోర్.. ఇటు నీరజ్ మధ్య భీకరమైన పోటీ ఉన్న నేపథ్యంలో బీహార్లో ప్రధాన ప్రతిపక్షం రాష్ట్రీయ జనతాదళ్ కూడా రంగంలోకి దిగింది. పటిష్టమైన వ్యూహాలను అమలు చేస్తోంది. ఇక్కడ ఆర్జెడి అభ్యర్థిగా రేఖ గుప్త పోటీలో ఉన్నారు. ఆమె ప్రజల సమస్యలను పదే పదే ప్రస్తావిస్తున్నారు. డ్రైనేజీ సమస్య.. రోడ్ల దుస్థితి.. మౌలిక వసతులు లేకపోవడం.. నిరుద్యోగం వంటి సమస్యలను పదేపదే ప్రస్తావిస్తున్నారు. రేఖ తరఫున తేజస్వి యాదవ్ ప్రచారం చేస్తున్నారు. ప్రభుత్వ విధానాల మీద తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు.ఒకవేళ ప్రశాంత్ కిషోర్ భారతీయ జనతా పార్టీ వైపు ఉండే ఓటర్లను తన వైపు తిప్పుకోగలిగితే.. తమకు ప్రయోజనం లభిస్తుందని ఆర్జెడి భావిస్తోంది. పాట్నాకు దగ్గరగా ఉండే బాంకి పూర్ నియోజకవర్గాన్ని మామూలుగా చూడకూడదు. ఇది ప్రశాంత్ కిషోర్ రాజకీయ అస్థిత్వానికి.. బిజెపి జాతీయ అధ్యక్షుడి పరువుకి.. తేజస్వి యాదవ్ రాజకీయ భవితవ్యానికి సంబంధించింది.. అందువల్లే ఈ నియోజకవర్గంలో ఉప ఎన్నిక జాతీయస్థాయిని ఆకర్షిస్తోంది.

జర్మనీ భాష శిక్షణ తరగతులను ప్రారంభించిన కలెక్టర్



నిజామాబాద్ప్రతినిధి, అక్టోబర్ 15(డీకే చాటింపు): జర్మనీ దేశంలో ఆకర్షణీయమైన వేతనాలతో కూడిన ఉద్యోగాలు పొందేందుకు వీలుగా అర్హులైన యువతీ, యువకులకు ఉపాధి కల్పన, శిక్షణ శాఖ ద్వారా ఉచితంగా అందిస్తున్న జర్మనీ భాష శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి హితవు పలికారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఐ.టీ.ఐలో ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులను కలెక్టర్గురువారంలాంచనంగా ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ, జర్మనీలో నర్సింగ్, కార్పెంటర్, ఫిజియోథెరపి వంటి అనేక రంగాలలో విస్తృత ఉద్యోగ అవకాశాలు ఉండడంతో రాష్ట్ర ప్రభుత్వం ఆ దేశంతో ఉద్యోగాల కల్పన కోసం ఒప్పదం చేసుకుందని తెలిపారు. ఇందులో భాగంగానే అర్హులైన వారికి ఉచితంగా జర్మనీ భాషలో శిక్షణ అందించేందుకు ఈ తరగతులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మూడు నెలల పాటు శిక్షణ అందించిన మీదట, ఉత్తీర్ణులు అయిన వారికి వీసాను సమకూర్చి జర్మనీ దేశంలో ఆకర్షణీయమైన వేతనంపై ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. మూడు నెలల పాటు కొనసాగే శిక్షణ తరగతులకు క్రమం తప్పకుండా హాజరవుతూ చక్కటి ప్రావీణ్యం సాధించా లని సూచించారు. తాము పని చేసే ఉద్యోగాలలో రాణించాలంటే భాషపై పట్టు ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అప్పుడే విధుల్లో రాణించగల్గుతారని అన్నారు. కెరీర్ లో చక్కటి ఎదుగుదలకు భాషా ప్రావీణ్యం ఎంతో దోహదపడుతుందని, మానసిక వృద్ధికి కూడా ఉపకరిస్తుందని పేర్కొన్నారు. కలెక్టర్ గా ఈ ప్రాంత ప్రజలకు సమర్థవంతంగా సేవలు అందించాలనే తపనతో తాను కూడా తెలుగు నేర్చుకున్నానని కలెక్టర్ ఈ సందర్భంగా వెల్లడించారు. యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పన విషయంలో జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పన, శిక్షణ అధికారిణి విజేత, బాలుర, బాలికల ఐ.టి.ఐ ప్రిన్సిపాల్స్ యాదగిరి, విద్యాసాగర్, జర్మనీ భాషా బోధకుడు ధీరజ్, స్థానిక కార్పొరేటర్ జగదీశ్ కులకర్ణి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హస్తినాపురం డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అందోజు సత్యం చారి జన్మదిన వేడుకలు



ఎల్బీనగర్ (డీకే చాటింపు) హస్తినాపురం: హస్తినాపురం డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అందోజు సత్యం చారి జన్మదిన వేడుకలు గురువారంహోహోహోఅత్యంత వైభవంగా జరిగాయి. బైరామల్ గూడ లోని ఈదులకంటి రామ్ రెడ్డి గార్డెన్స్ లో జరిగిన ఈ కార్యక్రమానికి పలు పార్టీల నాయకులు హాజరై సత్యం చారికిహోహోహోహృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకుముందు స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సత్యం చారి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం ఫంక్షన్ హాల్‌లో అభిమానులు, నాయకుల సమక్షంలో భారీ కేక్‌ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం కార్యకర్తలు బాణసంచా కాల్చి, స్వీట్లు పంచుకుని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. సత్యం చారి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, హస్తినాపురం డివిజన్ అభివృద్ధికి ఆయన పడుతున్న తపన ప్రశంసనీయమని అన్నారు. యువ నాయకత్వాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, సత్యం చారి లాంటి చురుకైన నాయకులు రాజకీయాల్లో మరింత ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే అందోజు సత్యం చారి భవిష్యత్తులో కార్పొరేటర్ స్థాయికి ఎదగడం ఖాయమని అభిమానులు ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. . తన జన్మదిన వేడుకలకు విచ్చేసిన ముఖ్య అతిథులకు, వేలాదిగా తరలివచ్చిన అభిమానులకు అందోజు సత్యం చారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పెద్దల ఆశీస్సులు, ప్రజల ప్రేమాభిమానాలు తనకు కొండంత అండని ఆయన అన్నారు. హస్తినాపురం డివిజన్ ప్రజల సంక్షేమం కోసం, పార్టీ బలోపేతం కోసం ఒక సైనికుడిలా నిరంతరం శ్రమిస్తానని ఆయన స్పష్టం చేశారు. తనపై నమ్మకంతో వెన్నంటి నిలుస్తున్న ప్రతి ఒక్కరికీ రుణపడి ఉంటానని ఆయన ఉద్వేగంగా పేర్కొన్నారు. ఈ వేడుకలకు అభిమానులు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి



రంగారెడ్డి, (డీకే చాటింపు)గాంధీ భవన్ (హైదరాబాద్): గాంధీభవన్‌లోని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో నూతనంగా నియమితులైన లిరంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి చిగిరింత పారిజాత నర్సిం హారెడ్డి ఈరోజు వేదమంత్రోచ్ఛారణలు, పార్టీ శ్రేణుల కోలాహలం మధ్య అత్యంత వైభవంగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ బాధ్యతల స్వీకార కార్యక్రమానికి గౌరవ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గారు ముఖ్య అతిథిగా హాజరై నూతన అధ్యక్షురాలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడానికి, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడటానికి పారిజాత నర్సింహారెడ్డి గారి నాయకత్వం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం బాధ్యతలు స్వీకరించిన డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి గారు మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకత్వానికి, రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రంగారెడ్డి జిల్లాలోని ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని స్పష్టం చేశారు.ముఖ్య నాయకులు వి. హనుమంత్ రావు, చల్లా నర్సింహారెడ్డి, పట్నం సునీత మహేందర్ రెడ్డి, తెలంగాణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి, సరితా తిరుపతయ్య, చరణ్ కౌశిక్ యాదవ్, రఘునాథ్ యాదవ్, కాల్వ సుజాత, సామ రామ్మోహన్ రెడ్డి తో పాటు జిల్లాకు చెందిన ప్రజాప్రతిని ధులు, వివిధ మండలాల అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొని నూతన అధ్యక్షురాలిని పూలమాలలు, శాలువాల

సుప్రజ హాస్పిటల్" ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద



హైదరాబాద్, (డీకే చాటింపు): మియాపూర్ లో నూతనంగా నిర్మించిన "సుప్రజ హాస్పిటల్" ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ , కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కేపీ వివేకానంద్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా హాస్పిట్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ ఈటల రాజేందర్ .ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు శ్రీ వొడేపల్లి రాజేశ్వర్ రావు , కూకట్‌పల్లి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, డా. ప్రసన్న హరికృష్ణ , మియాపూర్ డివిజన్ అధ్యక్షులు లక్ష్మణ్, బీజేపీ సీనియర్ నాయకులు ప్రీతమ్ రెడ్డి , కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రీతిరెడ్డికి కమలమే ఛాయిస్



హైదరాబాద్, : మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత చామకూర మల్లారెడ్డి కోడలు డాక్టర్ ప్రీతిరెడ్డి క్రమంగా మేడ్చల్, మల్కాజిగిరి పరిధిలో తన రాజకీయ యాక్టివిటీని వేగవంతం చేస్తున్నారు. నియోజకవర్గంలో సొంత వర్గంతో ప్రత్యేక పర్యటనలు, జాతీయవాద భావజాలం ప్రతిబింబించేలా విద్యాసంస్థల్లో కార్యక్రమాలు, కమలనాథులతో తరచూ సత్సంబంధాలు కొనసాగిస్తుండటం చేస్తున్నారు. బీఆర్ఎస్‌లో ఊహాగానాలు, స్థానిక నేతల విభేదాల నడుమ ఆమె చూపు బీజేపీ వైపే ఉందన్న సంకేతాలు బలంగా వినిపిస్తుండటంతో.. మల్లారెడ్డి ఫ్యామిలీ నుంచి త్వరలోనే ఒకరు కమలం గూటికి చేరడం దాదాపు ఖాయమనే ప్రచారం సాగుతోంది. ప్రీతిరెడ్డి బీజేపీ బాట పడితే పార్టీలో సరికొత్త రాజకీయ చిక్కులు ఉత్పన్నమయ్యే అవకాశం ఉంది. మల్కాజిగిరి లోక్‌సభ స్థానం నుంచి ప్రస్తుతం ఈటల రాజేందర్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఒకవేళ మల్లారెడ్డి కుటుంబం తమ పొలిటికల్ ఫ్యూచర్ కోసం బీజేపీ లోక్‌సభ టికెట్ సీనియర్ నేత ఈటల రాజేందర్ భవిష్యత్ ఏమిటనేది ప్రశ్నార్థకంగా మారుతుంది. గతంలో హుజూరాబాద్ ప్రాతినిధ్యం వహించిన ఈటల, రాబోయే అసెంబ్లీ ఎన్నికల నాటికి మళ్లీ తన పాత నియోజకవర్గానికి పరిమితమవుతారా లేక మల్కాజిగిరి కేంద్రంగానే తన పట్టు నిలుపుకుంటారా అనేది కమలం పార్టీలో ఆసక్తికరమైన చర్చకు దారితీస్తోంది. మరోవైపు బీఆర్ఎస్ పార్టీలో కొనసాగితే భవిష్యత్తులో గెలుపు అవకాశాలు ఏమాత్రం ఉంటాయనే దానిపై మల్లారెడ్డి కుటుంబంలో అనుమానాలు వ్యక్తమవుతున్నట్లు తెలుస్తోంది. పార్టీ అధికారంలో లేకపోవడం, గులాబీ కేడర్‌లోనూ నిస్తేజం ఆవహించడంతో బీఆర్ఎస్ టికెట్ ఖాయమైనా విజయావకాశాలు తక్కువేనని వారు భావిస్తున్నట్లు సమాచారం. అందుకే, ప్రాంతీయ పార్టీల కంటే జాతీయ స్థాయిలో బలంగా ఉన్న బీజేపీని ఎంచుకోవడమే తమ రాజకీయ, వ్యాపార ప్రయోజనాలకు రక్షణగా ఉంటుందనే వ్యూహంతోనే ఈ పావులు కదుపుతున్నట్లు పొలిటికల్ సర్కిల్స్‌లో విశ్లేషణలు వస్తున్నాయి. మల్లారెడ్డి కుటుంబంలో మొదలైన ఈ రాజకీయ మార్పుల తుఫాను కేవలం ఒక కుటుంబానికే పరిమితం కాకుండా, మేడ్చల్-మల్కాజిగిరి ప్రాంతంలోని గులాబీ, కమలం పార్టీల సమీకరణాలను తలకిందులు చేసేలా కనిపిస్తోంది. సొంత పార్టీ బీఆర్ఎస్‌లో భవిష్యత్తు లేదని తేల్చుకుని బీజేపీ తలుపు తడుతున్న మోస్ట్ పవర్‌ఫుల్ ఫ్యామిలీకి కమలనాథులు ఎలాంటి హామీ ఇస్తారు? ఈటల రాజేందర్ లాంటి దిగ్గజ నేత ఈ పరిణామాలను ఎలా తట్టుకుంటారు? అనేవి రాబోయే రోజుల్లో తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికరమైన మలుపులుగా మారనున్నాయి.

ఎన్నికల అఫడవిట్లే ఆధారాలు



హైదరాబాద్, : తెలంగాణ రాజకీయాల్లో భూ వివాదాలు ఎప్పుడూ కేంద్రబిందువుగానే ఉంటాయి. అయితే ప్రస్తుతం రాష్ట్రంలో నడుస్తున్న రాజకీయ పరిణామాలు ఆరోపణల స్థాయిని దాటిపోయాయి. అఫిడవిట్లు, అధికారిక పత్రాల ఆధారంగా సాగుతున్న ఒక వ్యూహాత్మక దాడిలా మారా యి. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫాంహౌస్ భూములు, కేటీఆర్ ఆస్తుల సంపాదనపై కాంగ్రెస్ ప్రభుత్వం పావులు కదుపుతున్న తీరు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. ప్రత్యేకించి గత ఎన్నికల అఫిడవిట్లను ప్రస్తుత వాస్తవాలతో బేరీజు వేస్తూ అధికార పార్టీ సంధిస్తున్న ప్రశ్నలు బీఆర్ఎస్ ను డిఫెన్స్‌లో పడేశాయి. రాజకీయ నాయకుల గతం, వర్తమానం మధ్య వ్యత్యాసాన్ని ఎత్తిచూపడానికి ఎన్నికల సంఘానికి సమర్పించే అఫిడవిట్లే అత్యంత ప్రామాణికమైన ఆయుధాలుగా మారుతుంటాయి. ప్రస్తుత వివాదంలోనూ కాంగ్రెస్ పార్టీ ఇదే వ్యూహాన్ని అమలు చేస్తోంది. 2004లో కరీంనగర్ లోక్‌సభ స్థానం నుండి పోటీ చేసిన సమయంలో కేసీఆర్ సమర్పించిన అఫిడవిట్‌లో తనకు కనీసం ఒక్క ఎకరం వ్యవసాయ భూమి కూడా లేదని స్పష్టంగా పేర్కొన్నారు. అదేవిధంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 2009 ఎన్నికల అఫిడవిట్‌లో కేవలం ఒక ఎకరం భూమి మాత్రమే ఉన్నట్లు చూపించారని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వెల్లడించారు..కానీ తెలంగాణ ఉద్యమ కాలం నుంచి పదేళ్ల అధికార కాలం ముగిసేనాటికి ఈ కుటుంబం చేతిలో వేల ఎకరాల భూములు, వేల కోట్ల రూపాయల ఆస్తులు ఎలా సమకూరాయనేది ఇప్పుడు ప్రధాన చర్చనీయాంశమైంది. ఉద్యమ సమయంలో ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొని, ప్రాణాలర్పించిన అమరుల త్యాగాల పునాదుల మీద ఎదిగిన నేతలు, ఇంత భారీ స్థాయిలో సంపదను ఎలా కూడబెట్టారంటూ కాంగ్రెస్ సంధిస్తున్న ప్రశ్నలు రాజకీయంగా ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చిన ధరణి పోర్టల్ నిర్వహణపై అప్పట్లోనే విపక్షాలు అనేక విమర్శలు చేశాయి. అయితే ఇప్పుడు అదే ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని ప్రభుత్వ భూములు, పేదల భూములు, దళితులకు కేటాయించిన అసైన్డ్ భూములు కూడా అన్యాక్రాంతమయ్యాయని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోపిస్తోంది. ఈ అంశంపై కేవలం మాటల యుద్ధానికే పరిమితం కాకుండా.. సెక్షన్ 22ఏ కింద ఉన్న వివాదాస్పద భూముల వ్యవహారంపై అధికారికంగా రెవెన్యూ విచారణకు ఆదేశించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ పైచేయి సాధించింది. అసెంబ్లీ వేదికగా కూడా దీనికి సంబంధించిన పత్రాలను, రికార్డులను ప్రదర్శించి బీఆర్ఎస్ అధినేతను ఇరుకున పెట్టే ప్రయత్నం చేశారు. కేసీఆర్‌ను 'భూబకాసురుడు' అంటూ మంత్రి పొంగులేటి అభివర్ణించడం, కేటీఆర్ తన అమెరికన్ సక్సెస్, వంశపారంపర్య ఆస్తుల గురించి చేసిన ప్రకటనలను తప్పుపట్టడం చూస్తుంటే, రాబోయే రోజుల్లో ఈ అంశం మరింత తీవ్రరూపం దాల్చే అవకాశం ఉంది.

నవంబర్ 9న వరంగల్ ఎయిర్ పోర్టు టెక్నికల్ బిడ్..



హైదరాబాద్, : తెలంగాణ ప్రజలకు గుడ్ న్యూస్. రాష్ట్రంలో ప్రస్తుతం శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ మాత్రమే అందుబాటులో ఉండగా.. రానున్న రోజుల్లో మరో ఎయిర్‌పోర్ట్ కూడా రానుంది. అదే వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్ట్. ఈ కొత్త ఎయిర్ పోర్ట్‌పై తాజాగా కీలక ముందడుగు పడింది. రూ.213.59 కోట్లతో ఎయిర్ పోర్ట్ అభివృద్ధి పనులకు టెండర్ షెడ్యూల్ ప్రకటించారు. డొమెస్టిక్ టెర్మినల్, ఏటీసీ టవర్ నిర్మాణానికి తాజాగా టెండర్లను ఆహ్వానించారు. ఇక ఫైర్ స్టేషన్, సబ్ స్టేషన్, ఈ అండ్ ఐ వర్క్ షాప్ నిర్మాణం చేయనున్నారు. 18 నెలల్లో పనులు పూర్తి చేయాలని ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా నిబంధన విధించింది. ఈ నెల 28వ తేదీన ఎయిర్‌పోర్టులో ప్రీ-బిడ్ సమావేశం నిర్వహించనున్నారు. అక్టోబర్ 6వ తేదీ నుంచి నవంబర్ 3వ తేదీ వరకు బిడ్ల దాఖలుకు అవకాశం కల్పించారు. నవంబర్ 9వ తేదీన టెక్నికల్ బిడ్లను తెరవనున్నారు. నవంబర్ 30న ఫైనాన్షియల్ బిడ్లను ఓపెన్ చేయనున్నారు. తాజాగా ఈ ఎయిర్ పోర్ట్ పనులపై అధికారులతో కలెక్టర్ డాక్టర్ సత్యశారద సమీక్ష నిర్వహించారు. అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాలు, ఇతర అంశాలపై చర్చించారు. పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అయితే ఇప్పటికే ఈ ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా అనుమతులు జారీ చేసింది. రూ.496.86 కోట్ల అంచనాతో అనుమతులు ఇచ్చింది. భూసేకరణ, చట్టబద్ధమైన అనుమతులు, మౌలిక సదుపాయాల బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించింది. దీంతో ఇప్పటికే ప్రభుత్వం భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయగా.. ఇప్పుడు పనుల కోసం టెండర్లను ఆహ్వానించింది. దీంతో త్వరలోనే ఎయిర్‌పోర్ట్ పనులు మొదలుకానున్నాయి. త్వరలోనే ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలుస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీని శంకుస్థాపనకు ఆహ్వానించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. అటు మామునూరు ఎయిర్‌పోర్టుతో పాటు ఆదిలాబాద్, పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం ఎయిర్‌పోర్టుల కోసం ప్రతిపాదనలు సిద్ధం అయ్యాయి. అయితే మామునూరు ఎయిర్‌పోర్టును కాకతీయ స్ట్రైల్లో డిజైన్ చేయనున్నారు. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా డిజైన్‌కు రూపకపల్పన చేశారు. అటు ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుపై కూడా కీలక అప్డేట్ వచ్చింది. ఇప్పటికే భూసేకరణ కోసం కలెక్టర్ నోటిఫికేషన్ జారీ చేశారు. చుట్టపక్కల గ్రామాల్లో భూమిని సేకరించనున్నారు. ఈ ఏడాదిలోనే ఎయిర్‌పోర్ట్ పనులను స్టార్ట్ చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. వరంగల్, ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ పూర్తయితే రాష్ట్ర ప్రజలకు ఎంతో ఉపయోగం జరగనుంది. కొత్త కంపెనీల ఏర్పాటు, లాజిస్ట్రిక్స్ రంగం అభివృద్ధి చెందటం వల్ల ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయి. దీని వల్ల లాజిస్ట్రిక్ కంపెనీలకు కూడా లాభం జరగనుంది.

రంగంలోకి దిగిన అధికారులు ఫాంహౌస్ లెక్కలు తేల్చేస్తారా..?



హైదరాబాద్, : తెలంగాణ రాజకీయాల్లో ఏళ్ల తరబడి ఒక మిస్టరీగా, అధికార కేంద్రానికి ప్రతిరూపంగా నిలిచిన సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి ఫామ్‌హౌస్ కాంపౌండ్ ఇప్పుడు చట్టపరమైన, పరిపాలనాపరమైన చక్రబంధంలో చిక్కుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన 30 రోజుల డెడ్‌లైన్ ప్రకటన ఊరికే కాదని నిరూపిస్తూ, రెవెన్యూ యంత్రాంగం వేగంగా ఆచరణలోకి దిగింది. మార్కూక్ తహశీల్దార్ కార్యాలయంలో గజ్వేల్ ఆర్డీవో చంద్రకళ నేతృత్వంలో సర్వేయర్లు, రెవెన్యూ ఉన్నతాధికారులు అత్యవసర సమీక్ష నిర్వహించి, ఫామ్‌హౌస్ పరిధిలోని పాత పహాణీలు, భూముల క్రయవిక్రయాల రికార్డులను క్షుణ్ణంగా తవ్వితీస్తున్నారు. ఈ గ్రౌండ్-లెవల్ ఆపరేషన్ అంతిమ లక్ష్యం.. ఫామ్‌హౌస్ కాంపౌండ్ వాల్ లోపల ఉన్నది కేవలం కేసీఆర్ చెబుతున్న పట్టా భూములు మాత్రమేనా లేక దళితులకు కేటాయించిన సీలింగ్, అసైన్డ్, ప్రభుత్వ కాలువల స్థలాలు ఏమైనా ఆక్రమణకు గురయ్యాయా అనే నిర్దిష్టమైన ప్రశ్నలకు చట్టబద్ధమైన సమాధానాలు రాబట్టడమే. క్షేత్రస్థాయి డిజిటల్ ల్యాండ్ సర్వే చేపట్టడానికి ముందు చట్టపరమైన చిక్కులు రాకుండా ఉండేందుకు, భూ సర్వే నిబంధనల ప్రకారం భూ యజమానులకు ముందస్తు నోటీసులు జారీ చేయడానికి అధికారులు లీగల్ కసరత్తు పూర్తి చేస్తున్నారు. అతి త్వరలోనే కేసీఆర్‌తో పాటు సంబంధిత ప్రతినిధులకు ఈ అధికారిక నోటీసులు అందనున్నట్లు సమాచారం. ఈ పరిణామం రేవంత్ రెడ్డి సర్కార్ చేపడుతున్న ఆపరేషన్‌ను కేవలం రాజకీయ విమర్శల స్థాయి నుంచి రెవెన్యూ రికవరీ స్థాయికి తీసుకెళ్లింది. శాసనసభలో కాంగ్రెస్ ప్రభుత్వం లెక్కలు చూపించడమే కాకుండా, నెల రోజుల గడువు పెట్టి సిద్దిపేట జిల్లా కలెక్టర్‌ను బాధ్యుడిని చేయడంతో అధికారులు ఏమాత్రం ఉపేక్షించకుండా ఫైల్స్‌ను సిద్ధం చేస్తున్నారు. సర్వే నిర్వహణ సమయానికి భూ యజమానులు లేదా వారి ప్రతినిధుల సమక్షంలోనే కొలతలు వేయాలని భావిస్తుండటంతో, ఎర్రవల్లి పరిసరాల్లో మునుపెన్నడూ ఉత్కంఠ వాతావరణం నెలకొంది. ప్రతిపక్ష హోదాలో ఉన్న కేసీఆర్‌ను రాజకీయంగా నిరోధించలేక, కాంగ్రెస్ ప్రభుత్వం పాత కక్షలతోనే నోటీసులు, విచారణల పేరుతో హడావుడి చేస్తోందని మండిపడుతున్నాయి. గత పదేళ్లలో లేని భూ సమస్యలు ఇప్పుడు కొత్తగా ఎలా ఊడిపడ్డాయని, ఇది తమ అధినేత మనోధైర్యాన్ని దెబ్బతీసేందుకు అధికార పక్షం ఆడుతున్న కక్షసాధింపు నాటకమని విమర్శిస్తున్నాయి. చట్టబద్ధంగా కొనుగోలు చేసిన భూములపై బురదజల్లడం కాంగ్రెస్ డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగమేనని గులాబీ నేతలు స్పష్టం చేస్తున్నారు. 30 రోజుల కాలమితిలో రెవెన్యూ యంత్రాంగం ఇచ్చే డిజిటల్ సర్వే నివేదిక ఆధారంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి తదుపరి చర్యలకు దిగుతుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఒకవేళ ప్రభుత్వ, అసైన్డ్ భూములు ఆక్రమణలో ఉన్నట్లు సర్వేలో తేలితే, వాటిని స్వాధీనం చేసుకుని దళితులకు పంపిణీ చేస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి సవాల్ నెరవేరుతుందా లేదా ఈ వివాదం సుదీర్ఘ న్యాయపోరాటానికి దారితీస్తుందా అనేది రాబోయే కొద్ది రోజుల్లో తేలనుంది.

జెన్ జీ లక్ష్యంగా యువ వికాసం

వరంగల్, : తెలంగాణ రాజకీయాల్లో నిరుద్యోగ అంశం ఎప్పుడూ ప్రధాన అంశమే. అధికారంలోకి రావడానికి ముందు యువతను ఆకర్షించేందుకు ఇచ్చిన హామీలు, ఆ తర్వాత వాటి అమలులో జాప్యం ప్రభుత్వాల పట్ల తీవ్ర వ్యతిరేకతకు దారితీస్తుంటాయి. సరిగ్గా ఇదే కోణంలో రేవంత్ రెడ్డి సర్కార్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన 'రాజీవ్ యువ వికాసం' పథకం ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. లక్షలాది మంది నిరుద్యోగ యువత ఉపాధి కోసం ఎదురుచూస్తున్న ఈ ఫైలు గత కొన్ని నెలలుగా కార్యరూపం దాల్చకపోవడం అధికార కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా పెద్ద తలనొప్పిగా మారింది. స్వశక్తితో యువత వ్యాపారాలు చేసుకునేలా ఆర్థిక చేయూతనందించే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ స్కీమ్‌ను తెరపైకి తెచ్చింది. 6 వేల కోట్ల భారీ బడ్జెట్ కేటాయింపులతో, హైదరాబాద్‌లో భారీ హోర్డింగులతో చేసిన ప్రచారం యువతలో భారీ ఆశలను రేకెత్తించింది. అయితే, ఆచరణలోకి వచ్చేసరికి నిధుల కొరత, సిబిల్ స్కోర్ నిబంధనలు, బ్యాంకర్ల ఉదాసీనత వంటి కారణాలతో ఈ స్కీం నిలిచిపోయింది. దీనికి తోడు స్థానిక ఎమ్మెల్యేల జోక్యం, సిఫార్సుల పర్వం నడుస్తోందన్న ఆరోపణలు ప్రభుత్వ నైతికతను ఇరుకున పెట్టాయి. మాటిచ్చి అమలు చేయడంలో రేవంత్ సర్కార్ విఫలమైందంటూ ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలకు ఈ పథకం నిలిచిపోవడం బలాన్ని చేకూర్చింది. యువ శక్తి ఎటుపోయింది? అంటూ ప్రతిపక్షాలు ప్రతి వేదికపై నుంచి ప్రభుత్వాన్ని నిలదీస్తున్న తరుణంలో, ప్రభుత్వం పట్ల యువతలో పెరుగుతున్న అసంతృప్తిని చల్లారాల్సిన అవసరం ఎంతైనా ఏర్పడింది. రాజకీయ విమర్శల నుంచి తప్పించుకోవడానికి, ముఖ్యంగా భవిష్యత్తు ఎన్నికల్లో కీలకమైన జెన్ జీ ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి రేవంత్ సర్కార్ ఇప్పుడు మళ్లీ ఈ పథకానికి దుమ్ము దులుపుతోంది. ఇందులో భాగంగానే ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా నవంబర్ 19 నుంచి ఈ పథకం ద్వారా తొలి విడత ఆర్థిక సాయం అందించేలా కసరత్తు జరుగుతోంది. వచ్చిన లక్షలాది దరఖాస్తులను పరిశీలించడం, పారదర్శకత లేకపోతే మళ్లీ విమర్శలు ఎదురుకావడం ప్రభుత్వానికి కత్తి మీద సాములాంటి విషయమే. ఇప్పటికే కొన్ని బ్యాంకులు ఇంటర్వ్యూలు పూర్తి చేసినా, క్షేత్రస్థాయిలో అమల్లో స్పష్టత కొరవడింది. హామీల అమలు విషయంలో ఎదుర్కొంటున్న వ్యతిరేకతను తిప్పకొట్టేందుకు, ప్రజా వ్యతిరేకతను తగ్గించుకునేందుకు ఈ డ్యామేజ్ కంట్రోల్ అవసరమని రేవంత్ సర్కార్ భావిస్తున్నట్టు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. నవంబర్ 19 నాటికి నిజంగానే నిరుద్యోగుల ఖాతాల్లో సబ్సిడీ రుణాలు జమ అవుతాయా? లేక ఇది మరోసారి రాజకీయ మైలేజ్ కోసం చేస్తున్న కాలయాపన ప్రకటన మాత్రమేనా అనేది వేచి చూడాలి.

డైవర్షన్ అండ్ అటాక్ గేమ్



హైదరాబాద్, : తెలంగాణ రాజకీయ రంగస్థలంపై ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వేస్తున్న రాజకీయ అడుగులు ప్రతిపక్ష భారత్ రాష్ట్ర సమితి కి పెద్ద అగ్నిపరీక్షగా మారుతున్నాయి. ప్రజా సమస్యలు, పాలనా లోపాలపై ప్రభుత్వాన్ని నిలదీయాలని బీఆర్ఎస్ ప్రయత్నించిన ప్రతిసారీ.. సీఎం రేవంత్ రెడ్డి తనదైన శైలిలో అజెండాను అకస్మాత్తుగా మార్చేసి ప్రతిపక్షాన్ని డిఫెన్స్‌లోకి నెట్టడంలో విజయం సాధిస్తున్నారు. అసెంబ్లీ గేటు వద్ద జరిగిన వివాదాన్ని దళిత ఆత్మగౌరవ అంశంగా మలచడం నుంచి, 22ం నిషేధిత భూముల చర్చను నేరుగా కేసీఆర్ కుటుంబ భూములపై విచారణ వైపు తిప్పడం వరకు రేవంత్ వ్యూహాత్మక అజెండా పాలిటిక్స్ నడిపిస్తున్నారు. ఈ పొలిటికల్ ట్రాప్‌లో చిక్కుకుని అసెంబ్లీ సభ నుంచి కేటీఆర్ సహా ప్రధాన బీఆర్ఎస్ నాయకులు వరుసగా సస్పెండ్ కావడంతో, ప్రతిపక్షం ఫీల్డ్‌లో ఉండి శాసనసభ వేదికగా లేవనెత్తాల్సిన ప్రజా సమస్యల అజెండా మూలనపడింది. సభలో సీఎం సుదీర్ఘ ప్రసంగం చేస్తూ, రికార్డులను బహిర్గతం చేస్తూ, రెవెన్యూ విచారణలకు ఆదేశిస్తుంటే.. దానికి సభ లోపల నుంచి సమర్థవంతమైన రీ-కౌంటర్ ఇవ్వలేక బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు బయట పడిపోవడం రేవంత్ రెడ్డి నైతిక విజయాన్ని ప్రతిబింబిస్తోంది. ప్రత్యర్థి వ్యూహాన్ని ముందుగా అంచనా వేసి కౌంటర్ అజెండాను సిద్ధం చేసుకోవడంలో బీఆర్ఎస్ ద్వితీయ శ్రేణి నాయకత్వం విఫలమవుతోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రధానంగా, రేవంత్ రెడ్డి ఆడుతున్న డైవర్షన్ అండ్ అటాక్ గేమ్‌ను తిప్పికొట్టడంలో కేటీఆర్, హరీష్ రావుల ప్రతిదాడి తాత్కాలిక మీడియా సమావేశాలకే పరిమితమవుతోంది. శాసనసభ వేదికపైకి రాకుండా కేవలం తెలంగాణ భవన్‌కు పరిమితమై ఇచ్చే స్పష్టతలకు, అధికారికంగా ప్రభుత్వ రికార్డుల ప్రాతిపదికన సీఎం చేసే ప్రకటనలకు మధ్య ఉన్న రాజకీయ ప్రాధాన్యతలో చాలా తేడా ఉంది. ప్రభుత్వం తమనే లక్ష్యంగా చేసుకుని విచారణల వల పన్నుతున్నప్పుడు, దానికి సమాంతరంగా ప్రజల్లోకి వెళ్లే క్రమశిక్షణతో కూడిన వ్యూహం లోపించడం వల్ల బీఆర్ఎస్ క్షేత్రస్థాయి శ్రేణులు కూడా కొంత ఆత్మరక్షణలో పడుతున్నాయి. ఇలాంటి సంక్లిష్టమైన పరిస్థితుల్లో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు స్వయంగా ఫీల్డ్‌లోకి రాక తప్పని పరిస్థితి ఏర్పడింది. కేవలం కేటీఆర్, హరీష్ రావుల పోరాటంతో రేవంత్ రెడ్డి విసురుతున్న రాజకీయ, ఆర్థిక, చట్టపరమైన బాణాలను పూర్తిగా తిప్పికొట్టడం కష్టమనే సంకేతాలు వ్యక్తమవుతున్నాయి. కేసీఆర్ స్వయంగా ప్రజల్లోకి వచ్చి , మీడియా వేదికగా రేవంత్ రెడ్డి చేస్తున్న ఆరోపణలను సమర్థవంతంగా, తనదైన మార్క్ శైలిలో తిప్పికొడితే తప్ప గులాబీ శ్రేణుల్లో మళ్లీ పాత ఉత్సాహం నింపడం సాధ్యపడదు. ఈ వ్యూహాత్మక పోరాటంలో బీఆర్ఎస్ తన విధానాన్ని తక్షణమే మార్చుకోవాల్సి ఉంది. అధికార పక్షం విసిరే వివాదాల ఉచ్చులో చిక్కుకుని అసెంబ్లీ బహిష్కరణలు, సస్పెన్షన్లకు గురికాకుండా.. రేవంత్ సర్కార్ లేవనెత్తుతున్న ప్రతి అంశానికి పక్కా రికార్డులతో సభలోనే ఎదురుదాడి చేయాల్సి ఉంది. 30 రోజుల ఎర్రవల్లి భూముల విచారణ ముగిసేలోగా బీఆర్ఎస్ గనుక రాజకీయంగా పుంజుకోకపోతే, కాంగ్రెస్ పార్టీ ఈ భూముల వివాదాన్ని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల వరకు ప్రధాన ప్రచారాస్త్రంగా వాడుకునే ప్రమాదం ఉంది. తెలంగాణ రాజకీయాల్లో రేవంత్ రెడ్డి వర్సెస్ కేసీఆర్ ప్రత్యక్ష సమరానికి సమయం ఆసన్నమైంది. రేవంత్ వేస్తున్న వ్యూహాత్మక పాచికలను తిప్పికొట్టే రాజకీయ చతురత, తెలంగాణ సెంటిమెంట్ అస్త్రం కేసీఆర్ దగ్గరే ఉన్నాయి. మరి గులాబీ అధినేత ఎప్పుడు ఫామ్‌హౌస్ దాటి ప్రజాక్షేత్రంలోకి వచ్చి ఈ పొలిటికల్ నెరేటివ్‌ను తనవైపు తిప్పుకుంటారో వేచి చూడాల్సిందే.

22ఏ భూముల వివాదాలకు పరిష్కారం.. 30 రోజుల్లో న్యాయం జరిగేలా చర్యలు

హైదరాబాద్, : తెలంగాణలో 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న నిరుపేదల ఆస్తుల వివాదాలను వేగంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. సీసీఎల్ఏ, న్యాయశాఖ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ఉన్నతాధికారులతో హైపవర్ కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా ప్రకటించారు. యూఎల్‌సీ భూములు, ఆమోదిత లేఅవుట్లలో ప్రభుత్వ భూములు, సింగరేణి కోల్‌బెల్ట్, జీవో 59, జీవో 118, అసైన్డ్ భూములు, ఇందిరమ్మ ఇళ్లు, నాలా రుసుములు, అనధికార లేఅవుట్లు, లీజ్‌హోల్డ్ ఆస్తులు, భూదాన్ భూములు తదితర 12 అంశాలపై ప్రభుత్వం పరిష్కార చర్యలు ప్రకటించింది. తెలంగాణలో 22ఏ నిషేధిత జాబితాలో చేరిన నిరుపేదల ఆస్తుల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. ఈ అంశంపై బుధవారం అసెంబ్లీలో జరిగిన స్వల్పకాలిక చర్చలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. 22ఏ నిషేధిత జాబితా వివాదాల పరిష్కారానికి సీసీఎల్ఏ ప్రత్యేక కార్యదర్శి, న్యాయశాఖ కార్యదర్శి, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ఉన్నతాధికారితో హైపవర్ ఆఫీసర్స్ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. నిరుపేదలకు సంబంధించిన న్యాయబద్ధమైన కేసుల్లో అన్యాయం జరగకుండా నిర్ణీత గడువుల్లో పరిష్కారం చూపుతామని తెలిపారు. భూములకు సంబంధించిన చట్టాలు, నిబంధనలు నిజాం కాలం నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు వరకు ఎలా మారాయన్న అంశాలను సీఎం రేవంత్ సభలో వివరించారు. ఈ చారిత్రక పరిణామాల నేపథ్యంలో 22ఏ కింద నిషేధిత జాబితాలో ఉన్న వివిధ రకాల భూములు, ఆస్తుల సమస్యలను ప్రభుత్వం విడివిడిగా పరిశీలించనుంది. ప్రధాన అంశాలపై చర్యలు తీసుకునే ప్రతిపాదనలను వెల్లడించిందిఅర్బన్ ల్యాండ్ సీలింగ్ (యూఎల్‌సీ) మిగులు భూముల విషయంలో పాక్షికంగా క్రమబద్ధీకరించిన, క్రమబద్ధీకరించని కాలనీలకు వర్తించేలా కొత్త విధానం తీసుకురానుంది. పాత పెండింగ్ దరఖాస్తులతో పాటు కొత్త దరఖాస్తులనూ ఈ విధానంలో పరిగణనలోకి తీసుకోనుంది.

ఇంటి వద్దకే బస్సు...



విజయవాడ: ప్రయాణికుల కోసం ఏపీఎస్ఆర్టీసీ మరో సరికొత్త ప్రయోగానికి శ్రీకారం చుట్టనుంది. ఇంటి వద్దే పికప్ సౌకర్యం కల్పించే ఆలోచన చేస్తోంది. పదిమందికిపైగా బల్క్ బుకింగ్ చేసుకుంటే వారి ఇంటి వద్దకే బస్సును పంపించే ఆలోచన చేస్తోంది. అయితే దూరప్రాంతాలకు వెళ్లే హైయ్యండ్ బస్సు సర్వీసులలోనే ఈ విధానం అమలు చేయనున్నారు. అది కూడా విజయవాడ నగర పరిధిలో మాత్రమే ఈ విధానం అమలు చేసేందుకు ఏపీఎస్ఆర్టీసీ అధికారులు కసరత్తు చేస్తున్నారు.ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు ఏపీఎస్ఆర్టీసీ ఎప్పటికప్పుడు కొత్త చర్యలు చేపడుతూ వస్తోంది. ప్రయాణికుల ఆదరణ చూరగొనేందుకు కొత్త ప్రణాళికలు అమలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే విజయవాడ రీజియన్ ఆర్టీసీ అధికారులు ఓ సరికొత్త విధానాన్ని అనుసరించనున్నారు. ప్రయాణికుల ఇంటి వద్దకే బస్సు పికప్ సదుపాయాన్ని కల్పించేందుకు ప్రణాళికలు రచిస్తున్నారు. అయితే ఇవి కేవలం కొన్ని బస్సులకే అమలు చేయనున్నారు. దూర ప్రాంతాలకు వెళ్లే ఆర్టీసీ అగ్రశ్రేణి బస్సులలో పదిమందికి పైగా ప్రయాణికులు తమ టికెట్లను బల్క్‌గా బుక్ చేసుకుంటే.. ఆర్టీసీ అధికారులు ఇంటి వద్దకే పికప్ కోసం బస్సును పంపించే ఆలోచన చేస్తున్నారు.మరోవైపు ఏపీఎస్ఆర్టీసీకి చెందిన సూపర్ లగ్జరీ, ఏసీ, స్లీపర్ వంటి బస్సులు దూరప్రాంతాలకు సేవలు అందిస్తుంటాయి. ఈ బస్సులలో ప్రయాణించేందుకు మనమంతా ముందుగానే టికెట్లు బుక్ చేసుకుంటూ ఉంటాయి. అందులో నిర్దేశించిన సమయానికి బస్టాండ్ వద్దకు చేరుకుంటూ ఉంటాం. అయితే లగేజీ ఎక్కువగా ఉన్న సమయంలో బస్సులు ఆగే చోటకు చేరుకోవడం ఒక్కొక్కసారి ఇబ్బందిగా మారుతూ ఉంటుంది. ఇలాంటి ఇబ్బందులకు ఫుల్ స్టాప్ పెట్టేందుకు ఏపీఎస్ఆర్టీసీ అధికారులు ఈ ఇంటి వద్దే బస్ పికప్ ఆలోచన చేస్తున్నారు. ప్రయాణికులు బల్క్‌గా టికెట్లు బుక్ చేసుకున్న సమయంలో.. వారిని ఇంటి వద్ద నుంచే పికప్ చేసుకునే సౌకర్యం కల్పించాలని నిర్ణయం తీసుకున్నారు.అయితే రాష్ట్రవ్యాప్తంగా కాకుండా తొలుత ప్రయోగాత్మకంగా విజయవాడ నగర పరిధిలోనే ఈ ఇంటి వద్దే పికప్ విధానాన్ని అమలు చేయాలని ఏపీఎస్ఆర్టీసీ అధికారులు నిర్ణయించారు. ఇందులో భాగంగా హైయ్యండ్ శ్రేణిలో ఉన్న అన్ని ఏపీఎస్ఆర్టీసీ బస్సులను ప్రయాణికుల ఇళ్ల వద్దకు పంపించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఎవరైతే పదికి పైగా బల్క్‌గా టికెట్లు బుక్ చేసుకుంటారో ఆ ప్రయాణికులు.. తమ బుకింగ్ సమాచారాన్ని ముందుగా ఆర్టీసీ అధికారులకు తెలియజేయాల్సి ఉంటుంది. ఇక ఈ విధానాన్ని అమలు చేసేందుకు గానూ త్వరలోనే కొత్త వ్యవస్థను అమల్లోకి తెచ్చేందుకు విజయవాడ ఏపీఎస్ఆర్టీసీ అధికారులు కసరత్తు చేస్తున్నారు. దీనికి సంబంధించిన వివరాలు త్వరలోనే పూర్తిగా వెల్లడికానున్నాయి

మూడు మేయర్ సీట్లపై కమలం పార్టీకి పట్టు..



విశాఖపట్టణం : ఇటు టీడీపీ. ఇటు జనసేన. కూటమిలోని ఈ రెండు పార్టీలు.. స్థానిక ఎన్నికలపై ఎవరి లెక్కల్లో వారు బిజీగా ఉన్నారు. బీజేపీ కూడా సైలెంట్‌గా ఉంటూనే పకడ్బందీ ప్లానింగ్స్ చేస్తోందట. కార్పొరేషన్ ఎన్నికల్లో డైరెక్ట్ ఫైట్‌ను దృష్టిలో పెట్టుకొని వ్యూహాలకు పదును పెడుతోందట కమలం పార్టీ. విశాఖ మేయర్ పీఠంపై బీజేపీ స్పెషల్ ఫోకస్ పెట్టిందట. ఏపీ నగర పాలక సంస్థల్లో గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ అతిపెద్దది. 125 డివిజన్ల డీలిమిటేషన్ ప్రాసెస్ కూడా జరగబోతోంది. విశాఖ జిల్లాతో పాటు అనకాపల్లి జిల్లాలో విస్తరించి ఉంది. అందుకే ఇక్కడ మేయర్ పీఠం అంటే దాదాపు క్యాబినెట్ మంత్రితో సమానం అన్నట్లుగా భావిస్తున్నారు.ఆంధ్ర ప్రదేశ్ వార్తలుఏడాదికి ఐదారు వేల కోట్ల బడ్జెట్ ఉండే గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పీఠం అంటే చాలా పెద్ద పదవి అనే చెప్పొచ్చు. ప్రత్యక్ష ఎన్నికలు జరగబోతుండటంతో తమ పార్టీ అభ్యర్థిని రంగంలోకి దించాలని మూడు పార్టీలు ఆశిస్తున్నాయి. బీజేపీ ఈ మేయర్ పీఠాన్ని తమకు విడిచి పెట్టాలని కోరాలని డిసైడ్ అయిందట.1979లో కాంగ్రెస్ పార్టీతో పోటీపడి మరీ ప్రత్యక్ష ఎన్నికల్లో మేయర్ పీఠాన్ని సొంతం చేసుకుంది బీజేపీ. అప్పుడు జనసంఘ్ రూపంలో ఉన్న బీజేపీ.. తొలిసారి విశాఖ మేయర్ అభ్యర్థిని గెలిపించుకొని హిస్టరీ క్రియేట్ చేసింది. ఇప్పటికీ విశాఖ నగరంలో బీజేపీకి మంచి పట్టు ఉన్నట్లు చెబుతుంటారు. మొన్నటి ఎన్నికల్లో విశాఖ ఎంపీ సీటు బీజేపీకి ఇస్తారని ప్రచారం నడిచింది. కాని పొత్తుల్లో భాగంగా పక్కనున్న అనకాపల్లి స్థానం బీజేపీకి దక్కగా.. అక్కడి నుంచి కమలం పార్టీ ఎంపీ అభ్యర్థిగా సీఎం రమేష్ గెలిచారు. విశాఖ గ్రేటర్ పరిధి అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో కూడా కొంత విస్తరించి ఉంటుంది. దీంతో తమకు గ్రేటర్ పీఠం ఇస్తే ఈజీగా గెలుచుకోవచ్చనే అంచనాల్లో ఉందట కమలం పార్టీ. సేమ్‌టైమ్ గత ఎన్నికల్లో తమకు విశాఖ ఎంపీ సీటు ఇవ్వకపోవడంతో.. ఇప్పుడు మేయర్ పీఠం అయినా వదిలేయాలని రిక్వెస్ట్ చేస్తున్నారు బీజేపీ నేతలు.విశాఖ మేయర్ సీటుతో పాటు.. విజయవాడ, తిరుపతి నగర పాలక సంస్థలపై కూడా బీజేపీ ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. గ్రేటర్ విశాఖ పరిధిలో బీజేపీకి ఓ ఎమ్మెల్యే, మరో ఎంపీ ఉన్నారు. 2014లో కూడా విశాఖ ఎంపీ సీటును బీజేపీ గెలిచింది. దీంతో తమకు పట్టున్న చోట మేయర్ సీటు దక్కించుకొని.. ఇంకా బలం పెంచుకునే ప్లాన్‌లో ఉన్నారట కమలనాథులు. ఇక గత ఎన్నికల్లో విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సీటును గెలుచుకున్న బీజేపీ.. బెజవాడ మేయర్ సీటుకోసం పట్టుబట్టేందుకు రెడీ అవుతోందట. తిరుపతి మేయర్ స్థానం కూడా తమకే ఇవ్వాలని కోరబోతోందట. కూటమి పెద్దల భేటీలో తమ వాదనను బలంగా వినిపించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం సాగుతోంది. స్టేట్ మొత్తంలో అర్బన్ ఏరియాల్లో తమ ప్రాతినిధ్యాన్ని మరింత పెంచుకోవాలని బీజేపీ లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా మేయర్, డిప్యూటీ మేయర్, మున్సిపల్ ఛైర్మన్ పదవుల్లో పార్టీకి తగిన ప్రాధాన్యం దక్కేలా సీట్ల నర్దుబాట్లపై దృష్టి పెట్టాలని బీజేపీ డిసైడ్ అయిందట.రాష్ట్రంలో 17 మున్సిపల్ కార్పొరేషన్లు, 88 మున్సిపాలిటీలు, 18 నగర పంచాయతీలు ఉన్నాయి. వీటిలో మేయర్, మున్సిపల్ ఛైర్మన్ పదవుల పంపకంపై ఇప్పటి నుంచే రాజకీయ చర్చలు మొదలైనట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా విశాఖతో పాటు విజయవాడ, తిరుపతి నగరాలు రాజకీయ, ఆర్థిక, ఆధ్యాత్మికంగా కీలకమైనవి కావడంతో ఇక్కడ మేయర్ పీఠాలను దక్కించుకుంటే పార్టీకి సంస్థాగతంగా, రాజకీయంగా మరింత ప్రయోజనం ఉంటుందని బీజేపీ అంచనా వేస్తోందట.పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు, స్థానిక బలాబలాలు వంటి సమీకరణలు మేయర్ అభ్యర్థుల ఎంపికలో కీలకంగా మారే అవకాశం ఉంది. ఉత్తరాంధ్రలో తమకు ఎక్కువ సీట్లు ఇవ్వాలని బీజేపీ నేతలు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌పై ఒత్తిడి తెస్తున్నారట. అసెంబ్లీ ఎన్నికల్లో సర్దుబాట్ల కోసం ఫాలో అయిన విధానం కాకుండా.. ఇప్పుడు స్థానికంగా పార్టీల బలం, అభ్యర్థుల సామర్థ్యం, వార్డుల వారీగా సమీకరణాలను లెక్కలులోకి తీసుకోవాల్సి ఉంటుంది. విశాఖ, విజయవాడ, తిరుపతి మేయర్ పీఠాల కోసం బీజేపీ పట్టుబడితే.. కూటమిలోని టీడీపీ, జనసేన నుంచి స్పందన ఎలా ఉంటుందో.. కమలం పార్టీ ఆశించినట్లు మేయర్ సీట్లు దక్కుతాయో లేదో చూడాలి మరి.

25 ఇండస్ట్రియల్ పార్క్‌లకు లైన్ క్లియర్

అనంతపురం : కేంద్రం భవ్య పథకం కింద దేశవ్యాప్తంగా పారిశ్రామిక పార్కులను అభివృద్ధి చేయాలని సంకల్పించింది. ఇందులో భాగంగా తొలి దశలో దేశవ్యాప్తంగా 20 పార్కుల అభివృద్ధికి దరఖాస్తులు ఆహ్వానించగా ఏపీఐఐసీ ఆరింటికి ప్రతిపాదనలు పలికింది. అయితే రెండు పార్కులకు మాత్రమే కేంద్రం ఆమోదం తెలిపే అవకాశం ఉంది. దాంతో రెండో దశలో 16 చోట్ల పార్కుల అభివృద్ధికి వీలుగా ఏపీఐఐసీ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఈ 22తో పాటు మరో మూడు పార్కులను కూడా అభివృద్ధి చేయాలని భావిస్తోంది. దాని కోసమే ఇప్పుడు 25 పార్కులకు 20 ఎకరాలను కూడా రాష్ట్ర ప్రభుత్వం సేకరించింది.కూటమి ప్రభుత్వం పాలనలో ఆంధ్రప్రదేశ్‌కు కొత్త కళ సంతరించుకుంటోంది. కేంద్ర ప్రభుత్వ పథకాలైనా, కేంద్ర ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలైనా.. అభివృద్ధి చర్యలైనా ఆంధ్రప్రదేశ్ వరకూ వస్తున్నాయి. ఏపీలోని అధికారిక కూటమి ప్రభుత్వంలో బీజేపీ కూడా భాగస్వామ్యం కావడంతో దేశ వ్యాప్తంగా భవ్య పథకం కింద అభివృద్ధి చేస్తున్న పారిశ్రామిక పార్కుల్లో ఏపీకి కూడా అవకాశం కల్పించారు.రాష్ట్రంలో 25 భారీ పారిశ్రామిక పార్కులను అభివృద్ధి చేయాలని ఏపీఐఐసీ సంకల్పించింది. మౌలిక సదుపాయాల కల్పనకు వివిధ పథకాల కింద కేంద్ర నిధులను వినియోగించుకోవాలని భావిస్తోంది. భవ్య కింద 22 పార్కులను అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. ఈ 22తో పాటు రాష్ట్రంలో ఏర్పాటయ్యే భారీ ప్రాజెక్టులకు అనుసంధానంగా శ్రీకాకుళం, శ్రీసత్యసాయి, అనకాపల్లి జిల్లాల్లో కొత్తగా పారిశ్రామిక పార్కులు అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. దీని కోసం ఇప్పటికే 12 వేల ఎకరాలు సేకరించింది. కొత్తగా జాబితాలో చేరిన మూడు పార్క్‌ల కోసం మరో 8 వేల ఎకరాల సేకరణకు ప్రతిపాదనలు సిద్ధం చేసింది.భవ్య పథకం కింద రూ. 33,600 కోట్లతో దేశ వ్యాప్తంగా వంద పార్కులు అభివృద్ధి చేయాలన్నది కేంద్రం ప్రతిపాదన. ఇందులో మొదటగా 20 పార్కుల అభివృద్ధికి దరఖాస్తులు ఆహ్వానించగా.. రాష్ట్రం నుంచి ఆరింటికి ఏపీఐఐసీ ప్రతిపాదనలు పంపింది. అందులో కేవలం రెండింటికి మాత్రం కేంద్రం ఆమోదం తెలిపే అవకాశం ఉంది. రెండో దశలో 80 పార్కుల కోసం కేంద్రం దరఖాస్తులు ఆహ్వానించగా.. ఈ సారి 16 చోట్ల పార్కుల అభివృద్ధికి వీలుగా ఏపీఐఐసీ ప్రతిపాదనలు సిద్ధం చేసింది.ప్రస్తుతానికి పారిశ్రామిక పార్కులో మౌలిక సదుపాయాల కోసం ఎకరాకు రూ. కోటి చొప్పున కేంద్రం గ్రాంటుగా ఇస్తుంది.

ఈ పథకం కింద పార్కుల అభివృద్ధికి 90 శాతం భూములు సేకరించాలన్న నిబంధన ఉండటంతో ఇప్పటికే ఏపీఐఐసీ 22 పార్కులకు 12 వేల ఎకరాలను సేకరించింది. ఈ 22తో పాటు మరో మూడు పార్కుల అభివృద్ధికి కూడా ఏపీఐఐసీ ప్రతిపాదనలు రూపొందించడం విశేషం. శ్రీకాకుళం జిల్లా మూలపేట, శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి, అనకాపల్లి జిల్లాలో ఏర్పాటు చేయనున్న మూడు పార్క్‌ల ద్వారా మరో 8 వేల ఎకరాలను పారిశ్రామిక అవసరాల కోసం అందుబాటులోకి తేవాలని ఏపీఐఐసీ భావిస్తోంది.

వైసీపీలో 'సజ్జల-బొత్స' కల్లోలం!



గుంటూరు: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై బాంబు వేశారు విజయసాయిరెడ్డి. తనను నమ్మకద్రోహి అంటూ విమర్శించడానికి తట్టుకోలేక 2 పేజీల బహిరంగ లేఖను విడుదల చేశారు. ప్రధానంగా సజ్జల రామకృష్ణారెడ్డిని టార్గెట్ చేసుకున్నారు. ఆయనకంటే ఇంకా నమ్మకద్రోహి ఎవరు ఉంటారు అంటూ.. పార్టీలో తనకు జరిగిన అన్యాయాన్ని, అవమానాలను ఏకరువు పెడుతూ తన ఆవేదనను బయటపెట్టారు. అయితే మధ్యలో ఉత్తరాంధ్రకు చెందిన మాజీ మంత్రి అంటూ పరోక్షంగా బొత్స సత్యనారాయణ ప్రస్తావన తీసుకొచ్చారు. త్వరలో పార్టీ మారబోతున్న ఓ మాజీ మంత్రి అంటూ అభివర్ణించారు. బొత్సతో కలిసి సజ్జల రామకృష్ణారెడ్డి తనపై కుట్ర చేసి.. ఉత్తరాంధ్ర సమన్వయకర్త పదవి నుంచి తొలగించారని చెప్పుకొచ్చారు. అయితే ఇప్పుడు రెండు విషయాల్లో క్లారిటీ ఇచ్చారు విజయసాయిరెడ్డి. సజ్జల రామకృష్ణారెడ్డి టిడిపి కోవర్టుగా పనిచేస్తున్నారని ఒకవైపు.. బొత్స సత్యనారాయణ పార్టీ మారబోతున్నారు అని క్లారిటీ ఇచ్చారు. ఈ రెండు అంశాలు ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆందోళన నింపుతున్నాయి.విజయసాయిరెడ్డి లాజిక్ తో కొట్టారు. నమ్మకద్రోహి అయి ఉంటే నాడు కాంగ్రెస్ పార్టీతో రాజీ పడే వాడినని.. జగన్మోహన్ రెడ్డితో కేసులు పడేవాడిని కాదు అంటూ.. పార్టీ ఏర్పాటుకు ముందు నుంచే తాను జగన్మోహన్ రెడ్డికి నమ్మిన బంటు అని చెప్పే ప్రయత్నం చేశారు. మరోవైపు కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత సజ్జల రామకృష్ణారెడ్డి పై ఒక్క ఛార్జ్ షీట్ దాఖలు కాని విషయాన్ని ప్రస్తావించి.. టిడిపి తో కుమ్మక్కు అయ్యారని చెప్పేందుకు ఇంతకంటే మంచి ఉదాహరణ ఏముంటుందని చెప్పే ప్రయత్నం చేశారు. దానిపై కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఆలోచన మొదలైంది. సజ్జల రామకృష్ణారెడ్డి తీరు వల్ల పార్టీకి డ్యామేజ్ జరుగుతుందనే క్యాడర్ అభిప్రాయానికి మరింత బలం చేకూరింది.మరోవైపు బొత్స సత్యనారాయణ పార్టీ మారే అవకాశం ఉన్నట్లు ఇటీవల ప్రచారం నడిచింది. కుటుంబ అవసరాల రిత్యా ఆయన జనసేనలో చేరుతారన్న టాక్ కూడా ఉంది. కానీ ఇంతవరకు ఆ ప్రచారాన్ని ఖండించలేదు బొత్స. ఇప్పుడు విజయసాయిరెడ్డి ఆ ప్రస్తావన తీసుకొచ్చేసరికి ప్రాథమికంగా ఏదో జరిగిందన్న అనుమానం ఉంది. అయితే బొత్సకు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ప్రాధాన్యత దృష్ట్యా ఆయన పార్టీకి గుడ్ బై చెప్పారని మెజారిటీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిప్రాయపడ్డాయి. ఉత్త ప్రచారం అని తేల్చేసాయి. కానీ ఇప్పుడు విజయసాయిరెడ్డి బొత్స విషయంలో బాంబు పేల్చారు. ఆయన పార్టీ మారబోతున్నట్లు ప్రస్తావన తీసుకొచ్చారు. ఒకవైపు సజ్జల టిడిపి కోవర్టుగా పనిచేస్తున్నారని ఒకవైపు.. బొత్స పార్టీ మారబోతున్నారన్న విషయం ఒక వైపు.. వైసీపీలో కల్లోలం రేపుతోంది.

సజ్జల నన్ను కొట్టారు

సోనియా గాంధీని ఎదిరించి పార్టీ పెట్టిన తర్వాత.. వైయస్ జగన్మోహన్ రెడ్డికి అన్ని తనై నడిపించారు విజయసాయిరెడ్డి. జగన్ కంపెనీలలోకి ప్రవహించిన పెట్టుబడులు.. ఆయన స్థాపించిన సంస్థలు.. సంపాదించిన ఆస్తులు.. వీటన్నిటిని పర్యవేక్షించారు విజయసాయిరెడ్డి. అప్పట్లో కేంద్ర దర్యాప్తు సంస్థలు కేసులు పెట్టినప్పుడు.. కేంద్ర దర్యాప్తు సంస్థలకు దొరకకుండా జగన్ స్థాపించిన కంపెనీల వ్యవహారాలను.. లోగోట్టును బయటపడకుండా చూశారు విజయసాయిరెడ్డి. 2019 ఎన్నికల్లో జగన్ గెలవడంలో షర్మిల ఎంతైతే పాత్ర పోషించారు.. అంతకుమించిన స్థాయి పాత్రను విజయసాయిరెడ్డి పోషించారు. నాడు రాజ్యసభ సభ్యుడిగా విజయ సాయి రెడ్డి ఉండేవారు. ఎప్పుడైతే సజ్జల రామకృష్ణారెడ్డి జగన్ కోటరీలో చేరిపోయారో అప్పుడే పరిస్థితి మారిపోయింది. విజయసాయి రెడ్డి ప్రభ మసకబారడం ప్రారంభమైంది. ఈ నేపథ్యంలోనే విజయసాయిరెడ్డి సజ్జల రామకృష్ణారెడ్డి చేతిలో భౌతిక దాడికి గురయ్యారు. ఆ సమయంలో జగన్ పక్కనే ఉన్నప్పటికీ కనీసం మాట కూడా మాట్లాడలేదు. దీనికి తోడు అన్ని బాధ్యతల నుంచి విజయసాయిరెడ్డిని తప్పించారు. దీంతో తట్టుకోలేక విజయసాయిరెడ్డి బయటికి వచ్చేసారు. పార్టీ ద్వారా సంక్రమించిన రాజ్యసభ సభ్యత్వాన్ని కూడా వదులుకున్నారు.పార్టీ నుంచి బయటికి వచ్చిన తర్వాత విజయసాయిరెడ్డి అసలు విషయాలను బయటపెడుతున్నారు.. మద్యం కుంభకోణం.. ఇతర అక్రమాలను ఆయన మీడియా ముందు ఉంచుతున్నారు. ఈ క్రమంలోనే తాజాగా విజయసాయిరెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. నాడు పార్టీలో తాను ఎదుర్కొన్న ఇబ్బందులను.. అవమానాలను ఆయన బయటపెట్టారు. 2022లో వైసీపీ ప్లీనరీలో అందరి ముందు విజయసాయి రెడ్డి పై సజ్జల రామకృష్ణారెడ్డి భౌతిక దాడి చేశారు. నాడు జగన్ ప్రత్యేక పాత్రకే పరిమితమయ్యారని విజయసాయిరెడ్డి ఆరోపించారు. అన్ని బాధ్యతల నుంచి విజయసాయిరెడ్డిని జగన్ తప్పించారు. అంతేకాదు నాటి సజ్జల కేవలం ఎమ్మెల్యేలు ఎంపీలకు మాత్రమే కాకుండా మంత్రులకు కూడా జగన్ అపాయింట్మెంట్ లభించకుండా చేశారట. అందువల్లే వైసీపీ ఓడిపోయిందట. ఇప్పుడు టిడిపి కూటమితో సజ్జల రాజీ పడ్డారట. అందువల్లే నమోదైన కేసులలో ఆయన పేరు మీద చార్జిషీట్ ఏర్పాటు చేయలేదట. అంతేకాదు సజ్జల వల్ల జగన్ తన కుటుంబానికి దూరమయ్యారట. ఒకవేళ 2029 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి ఓటమి ఎదురైతే అది ముమ్మాటికి సజ్జల వల్లేనని విజయసాయి రెడ్డి ఆరోపించారు. మొత్తానికి విజయసాయిరెడ్డి మరోసారి వైసీపీలో ఉన్న అసలు వ్యవహారాలను బయట పెట్టడంతో.. ఇప్పుడు ఆ పార్టీ నేతలకు మాట్లాడే అవకాశం లేకుండా పోతుంది. సరిగా స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు వైసీపీలో జరుగుతున్న వ్యవహారాలను విజయసాయిరెడ్డి బయట పెట్టడంతో.. ఆ పార్టీకి ఉక్కపోత ఎదురవుతోంది.

ఏపీలో స్థానిక ఎన్నికలు.. చంద్రబాబు బాటలో జగన్!



కడప : వైయస్ జగన్మోహన్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక ప్రకటన చేశారు. ఒకవేళ ఎక్కడైనా ఏకగ్రీవాలు జరిగితే అటువంటి చోట నియోజకవర్గ ఇన్చార్జి లకు టికెట్లు ఇవ్వనని తేల్చి చెప్పారు. కానీ ఈ ప్రకటన వెనుక భారీ వ్యూహం ఉన్నట్లు అర్థం అవుతోంది. కచ్చితంగా ఈ ప్రకటనతో తెలుగుదేశం కూటమి ముందుగానే పావులు కదుపుతుంది. ముందుగా పులివెందుల నియోజకవర్గం పైనే ఫోకస్ పెడుతుంది. గత ఏడాది పులివెందుల జడ్పిటిసి స్థానం ఏ విధంగా పట్టుబట్టి గెలిచిందో.. కచ్చితంగా పులివెందుల మునిసిపాలిటీని సైతం అలాగే కైవసం చేసుకుంటుంది. ప్రత్యక్ష ఎన్నికలు కావడంతో ఒకరు మున్సిపల్ అభ్యర్థిగా వైసీపీ తరఫున బరిలో నిలుస్తారు. కానీ ఆ పార్టీకి కౌన్సిలర్ల అభ్యర్థులు మాత్రం దొరకరు. అంతలా ఉంటుంది టిడిపి వేట అక్కడ. ఇప్పటికే టిడిపి బృందం ఒకటి పులివెందులలో వాలిపోయింది. వారు వార్డుల్లో ఏకగ్రీవాలకు అప్పుడే ప్రయత్నాలు ముమ్మరం అయ్యాయిపులివెందులలో ఏకగ్రీవాలు జరిగితే మాత్రం జగన్మోహన్ రెడ్డి నుంచి మరో ప్రకటన వచ్చే అవకాశం ఉంది. మున్సిపల్ ఎన్నికల్లో కూటమి ఏకపక్షంగా గెలిచి.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి స్థానం దక్కకపోతే మాత్రం జగన్మోహన్ రెడ్డి కచ్చితంగా డిఫెన్స్ లో పడతారు. అయితే కీలక కూటమి నేతలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో చాలా మున్సిపాలిటీలు ఏకగ్రీవాలు జరుగుతాయి. అది జగన్మోహన్ రెడ్డికి కూడా తెలుసు. ఒకవేళ ఏకగ్రీవాలు జరిగి.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి భారీ ఓటమి ఎదురైతే.. జగన్మోహన్ రెడ్డి కచ్చితంగా స్థానిక ఎన్నికలను బహిష్కరిస్తారు. ఇది జరిగే పని అంటూ విశ్లేషకులు సైతం అభిప్రాయపడుతున్నారు.2021లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. ఆ సమయంలో ముందుగా పంచాయితీల ఎన్నికలు జరిగాయి. తరువాత మున్సిపల్ ఎన్నికలు జరిగాయి. కుప్పం నియోజకవర్గంలో అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మొత్తం మోహరించింది. ఎలాగైనా మున్సిపాలిటీ ని కైవసం చేసుకోవాలని చూసింది. అయినా సరే టిడిపి శ్రేణులు ప్రతిఘటించాయి. కానీ ఫలితం లేకపోయింది. పరిమిత వార్డులకే టిడిపి పరిమితం అయింది. అంతకుముందు పంచాయతీ ఎన్నికల్లో సైతం ప్రలోభాలతో, భయపెట్టి మరి వైసీపీ సానుభూతిపరులు గెలిచారు. కేవలం కుప్పం ఫలితాలతో చంద్రబాబు ఆలోచనలో పడ్డారు. అందుకే తరువాత వచ్చిన మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికలను బహిష్కరించారు చంద్రబాబు. ఇప్పుడు కూడా మున్సిపల్ ఎన్నికల్లో వైసీపీకి అదే పరిస్థితి ఎదురైన మరుక్షణం.. తరువాత ఆ రెండు స్థానిక ఎన్నికలను జగన్మోహన్ రెడ్డి బహిష్కరిస్తారు. ఇది ఒక వ్యూహం అని తెలుస్తోంది. స్థానిక ఎన్నికలు బహిష్కరించిన చంద్రబాబు స్ట్రాటజీ అప్పట్లో చాలా విమర్శలకు తావిచ్చింది. కానీ సార్వత్రిక ఎన్నికల నాటికి ఆ ప్రయోగమే ఫలించింది. ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి సైతం అదే ఫార్ములాను అనుసరించనున్నారు.

జొన్నగిరిలో వజ్రాల వేట!



కర్నూలు : కర్నూలు జిల్లాలోని జొన్నగిరి ప్రాంతం వజ్రాల వేటకు ప్రసిద్ధి. వర్షాకాలం వచ్చిందంటే చాలు.. ఇక్కడి ప్రజలు, చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన వారు వజ్రాల కోసం పొలాలు, పరిసర ప్రాంతాల్లో వెతుకులాట ప్రారంభిస్తారు. ముఖ్యంగా భారీ వర్షాలు కురిసిన తర్వాత నేలపైకి కొట్టుకొచ్చే రాళ్లు, ఖనిజాల్లో వజ్రాలు దొరికే అవకాశం ఉందన్న నమ్మకంతో చాలామంది ఈ వేటకు వస్తుంటారు.జొన్నగిరి ప్రాంతంలో వర్షం కురిసిన తర్వాత పొలాల్లోని మట్టి కొట్టుకుపోయి, భూమి లోపలి పొరల్లో ఉన్న రాళ్లు బయటపడతాయి. దీంతో వజ్రాల కోసం వెతికేవారికి అనుకూల పరిస్థితులు ఏర్పడతాయని స్థానికులు చెబుతుంటారు. వర్షం తగ్గిన వెంటనే కొందరు స్థానికులు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారు పొలాల్లోకి వెళ్లి నేలను జల్లెడ పడతారు. మెరుస్తున్న రాళ్లు కనిపిస్తే వాటిని సేకరించి పరీక్షించుకుంటారు. జొన్నగిరి ప్రాంతంలో గతంలో వజ్రాలు లభించాయన్న వార్తలు తరచూ వెలువడ్డాయి. కొందరికి విలువైన రాళ్లు దొరికాయని ప్రచారం జరగడంతో వర్షాకాలంలో వజ్రాల వేటపై ఆసక్తి మరింత పెరుగుతోంది. అయితే ప్రతి మెరిసే రాయి వజ్రం కాదని నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా కనిపించే కొన్ని ఖనిజాలు కూడా వజ్రాల మాదిరిగా మెరుస్తుంటాయి. నిజంగా వజ్రమా కాదా అనేది నిపుణుల పరీక్షల ద్వారానే నిర్ధారించాల్సి ఉంటుంది.వజ్రం దొరికితే ఒక్కసారిగా తమ జీవితాలు మారిపోతాయన్న ఆశతో కొందరు వర్షం పడిన ప్రతిసారీ పొలాల్లోకి వెళ్తుంటారు. గంటల తరబడి నేలను పరిశీలిస్తూ రాళ్లను ఏరుకుంటారు. వర్షాకాలంలో జొన్నగిరి ప్రాంతంలో కనిపించే ఈ దృశ్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. అయితే వజ్రాల వేటకు వెళ్లేవారు స్థానిక నిబంధనలు, భూమి యజమానుల అనుమతులు, భద్రతా అంశాలను తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. వర్షం పడితే జొన్నగిరిలో మొదలయ్యే ఈ వజ్రాల వేట.. అదృష్టాన్ని పరీక్షించుకునే ప్రయత్నంగా మారుతోంది.

అందుకే ఆమిర్‌ను గమనించలేదు....



బాలీవుడ్ కథానాయకప్రీతి జింటా, ఆమిర్ ఖాన్‌ను పట్టించుకోలేదనే వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ వీడియోపై ప్రీతి జింటా స్పందిస్తూ.. "క్లిక్‌బైట్ కోసం ఇలాంటి పనులు చేయడం మంచిది కాదు. నేను లోపల కొన్ని షాట్స్ షూట్ చేయాలనే తొందరలో, అలాగే 'బట్వారా 1947' ప్రమోషన్స్ కోసం ఫ్లైట్ అందుకోవాలనే కంగారులో ఉన్నాను. అందుకే ఆమిర్‌ను గమనించలేదు. ఒకవేళ మీ ఉద్దేశం ఏదైనా ప్రతికూలతను ప్రచారం చేయడమే అయితే ఇకపై నేను ఆగి ఫొటోలు దిగుతానని మాత్రం ఆశించవద్దు. ఆమిర్ పట్ల నాకు ఎంతో ప్రేమ, గౌరవం ఉన్నాయి. కాబట్టి ఇలాంటి ప్రచారం చేయడం మంచి పద్ధతి కాద"ని ఆమె అన్నారు. బాలీవుడ్ కథానాయకుడు ఆమిర్ ఖాన్ నిర్మాణ సంస్థ రూపొందించిన చిత్రం 'బట్వారా 1947'. సన్నీ దేఓల్ ప్రధాన పాత్రలోనటించారు. రాజ్‌కుమార్ సంతోషి దర్శకత్వం వహించా రు. ప్రీతిజింటా, షబానా ఆజ్మీ తదితరులు కీలక పాత్రలు పోషిం చారు.ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్ సినీప్రియుల్ని ఆక ట్టుకుంది.

'ఆంధ్రో డ్రీమ్స్' ప్రత్యేక ప్రదర్శన...



చిత్ర దర్శకురాలు మీనా లాంగ్‌జామ్ రూపొందించిన 'ఆంధ్రో డ్రీమ్స్' డాక్యుమెంటరీ ప్రత్యేక ప్రదర్శనను హైదరాబాద్‌లో నిర్వహించారు. మహిళా ఫొటోగ్రాఫర్లు, విజువల్ స్టోరీటెల్లర్స్ కోసం ఏర్పాటైన హర్‌ఫోకస్ కమ్యూనిటీ ఆధ్వర్యంలో, షెపర్డ్స్ స్టోరీస్ సాంస్కృతిక వేదిక సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది. హర్‌ఫోకస్‌ను స్పందన కోటేశ్వరమ్మ, కీర్తి సంగు, హృదయ పణుగటి, ప్రేరికా ఎం కలిసి స్థాపించారు.మణిపూర్‌లోని ఆంధ్రో గ్రామానికి చెందిన 66 ఏళ్ల లైబీ అనే మహిళ, గ్రామీణ ప్రాంతాల్లో బాలికల ఫుట్‌బాల్‌కు అందించిన ప్రోత్సాహం, ఆమె ప్రయాణం చుట్టూ ఈ డాక్యుమెంటరీ కథ సాగుతుంది. సినిమా ద్వారా మహిళల సంకల్పం, దర్శకురాలు ఆవిష్కరించారు. ప్రదర్శన అనంతరం మీనా లాంగ్‌జామ్ ప్రేక్షకులతో ముచ్చటిస్తూ డాక్యుమెంటరీ రూపకల్పన, ఆంధ్రో గ్రామం నేపథ్యం, చిత్రంలోని పాత్రల అనుభవాలు, సినిమా నిర్మాణ సమయంలో ఎదురైన అనుభవాలను పంచుకున్నారు. మహిళల కథలను, ప్రాంతీయ సంస్కృతులను, విభిన్న జీవిత అనుభవాలను డాక్యుమెంట్ చేసి వాటిని విస్తృత ప్రేక్షకులకు చేరువ చేయాలనే ఉద్దేశంతో హర్‌ఫోకస్ ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తోంది.

ఆ సంఘటనతో ఆత్మహత్య చేసుకోవాలనుకున్నా



ప్రముఖ హిందీ నటుడు గోవిందా గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. ఇప్పటివరకు ఎన్నో చిత్రాల్లో అద్భుతమైన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఆయన.. ఎంతోమంది అభిమానులను సంపాదించుకున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న గోవిందా.. తన జీవితంలో ఎదురైన విషాద సంఘటన గురించి, ఆ ఘటన తనపై ఎలాంటి ప్రభావం చూపిందో వివరించారు. గోవిందా మాట్లాడుతూ.. 1996లో తన తల్లి నిర్మలా దేవి మరణించారని, ఆమె మృతితో తాను తీవ్రంగా కృంగిపోయానని తెలిపారు. ఆమె లేని జీవితాన్ని ఎలా కొనసాగించాలో అర్థం కాక, జీవితంపై విరక్తి కలిగిందని చెప్పుకొచ్చారు. ఆ బాధను తట్టుకోలేక ఒకానొక దశలో ఆత్మహత్య చేసుకోవాలని కూడా భావించినట్లు వెల్లడించారు. అమ్మ మరణాన్ని తట్టుకోలేక చనిపోవాలని నర్మదా నది దగ్గరకు వెళ్లాను. నదిలోకి వెళ్తుండగా ఓ సాధువు నన్ను అడ్డుకున్నారు. ఆ సమయంలో నేను ఏం చేస్తున్నానో నాకు అర్థమైంది. నా పిల్లల కోసం బతకాలని నిర్ణయించుకున్నాను. మా తల్లి మరణించిన 10-15 రోజులకు ఆ ఆలోచన నుంచి పూర్తిగా బయటపడ్డానని గోవిందా తెలిపారు. ప్రస్తుతం గోవిందా చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

మాలో ఛాన్స్ కొట్టేసిన మీనాక్షి చౌదరి?



మెగాస్టార్ చిరంజీవి హీరోగా బాబీ కొల్లి దర్శకత్వంలో ప్రస్తుతం 'మెగా 158' అనే వర్కింగ్ టైటిల్‌తో ఓ సినిమా రూపొందుతున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఓ క్రేజీ న్యూస్ వైరల్‌గా మారింది. ఈ సినిమాలో మోస్ట్ బ్యూటిఫుల్ నటి మీనాక్షి చౌదరి భాగం కాబోతున్నట్లు, ప్రస్తుతం ఆమెతో మేకర్స్ మంతనాలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. మీనాక్షి ఈ చిత్రంలో హీరోయిన్ పాత్రలో కాకుండా ఓ గెస్ట్ పాత్రలో కనిపించబోతున్నట్లు సమాచారం.

ఆమెకు సంబంధించిన సన్నివేశాలు సెకండాఫ్‌లో వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు ఈ చిత్రంలో హీరోయిన్‌గా ఎవరు నటించబోతున్నారనే విషయాన్ని మేకర్స్ అధికారికంగా ప్రకటించలేదు. దీంతో ఈ సినిమాలో అసలు హీరోయిన్ పాత్ర ఉంటుందా? లేదా? అనే ఆసక్తి కూడా ప్రేక్షకుల్లో నెలకొంది. ఎస్‌ఎస్ తమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ సినిమాను ఈ ఏడాది డిసెంబర్‌లో విడుదల చేయాలని మేకర్స్ భావిస్తున్నట్లు సమాచారం.

రిలేషన్‌షిప్‌లో ఉన్నప్పుడు ప్రతి క్షణం ఎంతో భయంగా ఉండేది



టాలీవుడ్ హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ తన గత ప్రేమ జీవితంలో ఎదుర్కొన్న చేదు అనుభవాలను ఓ ఇంటర్వ్యూలో పంచుకుని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఒకప్పుడు తాను అనుభవించిన టాక్సిక్ రిలేషన్‌షిప్, ఎదుర్కొన్న మానసిక వేదన గురించి చెప్తూ ఎమోషనల్ అయ్యారు. ఆ బంధంలో ఉన్నంత కాలం ప్రతి క్షణం భయంతోనే బతికానని ఆమె తెలిపారు. ఆ రిలేషన్‌లో ఉన్నప్పుడు కనీసం తన సాధారణ పనులు కూడా ప్రశాంతంగా చేసుకోలేకపోయేదాన్ని అని చెప్పారు. ఏదైనా మాట్లాడే ముందు ఎదుటి వ్యక్తి ఎలా స్పందిస్తారో అని మనసులోనే వందసార్లు ప్రాక్టీస్ చేసుకోవాల్సి వచ్చేదని, ప్రతిరోజూ ఒక అనిశ్చితి భయం తనను వెంటాడేదని పేర్కొన్నారు. మనకు తెలియకుండానే చాలా నెమ్మదిగా, నిశ్శబ్దంగా ఆ భయాందోళన లోకి నెట్టబడతామని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తన మాజీ ప్రియుడి వల్ల తాను ఎన్నో మంచి సినిమా ప్రాజెక్ట్‌లను వదులుకోవాల్సి వచ్చిందని చెప్పారు. తన ప్రతి విషయంలోనూ అతడు ప్రత్యక్షంగా, పరోక్షంగా జోక్యం చేసుకునేవాడని తెలిపారు. క్రమంగా తన కుటుంబానికి, స్నేహితులకు తనను పూర్తిగా దూరం చేశాడని అన్నారు. బయటకు వచ్చినప్పుడు ఎవరైనా చూసి ఎలా ఉన్నావు అని ప్రేమగా అడిగితే ఎక్కడ ఏడ్చేస్తానో అని భయపడేదాన్ని అని చెప్పారు. ఎదుటి వ్యక్తి తనకు ఎంత హాని చేస్తున్నా, తన ఎదుగుదలను ఎలా అడ్డుకుంటున్నా ఒకానొక దశలో తన సొంత కుటుంబం నుంచే అతడిని కాపాడుతూ వచ్చానని ఆమె గుర్తు చేసుకున్నారు. అతడి ప్రవర్తన వల్ల చివరకు తన ఆత్మీయులకు, స్నేహితులకు పూర్తిగా దూరమైపోయానని అనుపమ ఎమోషనల్ అయ్యారు. ఆ బంధంలో ఉన్నంత కాలం ప్రతి క్షణం భయంతోనే బతికానని ఆమె తెలిపారు.

పూనకాలు తెప్పిస్తోన్న 'కాకా' టైటిల్ గ్లింప్స్



బాక్సాఫీస్ వద్ద 'వాల్తేరు వీరయ్య'తో సంచలన విజయం సాధించిన మెగాస్టార్ చిరంజీవి, మాస్ డైరెక్టర్ బాబీ కొల్లి కాంబినేషన్ మళ్లీ రిపీట్ అవుతోంది. ఈ చిత్రంలో అనస్వర రాజన్, నివేథా పేతురాజ్, సునీల్, గెటప్ శ్రీను కీలక పాత్రల్లో కనిపిస్తున్నారు. ఈ క్రేజీ ప్రాజెక్ట్ 'మెగా-158' నుంచి మెగా అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న బిగ్ అప్‌డేట్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా (ఆగస్ట్ 22న) వచ్చేసింది. ఈ సినిమాకు 'కాకా' అనే వింటేజ్ అండ్ పవర్‌ఫుల్ టైటిల్‌ను ఖరారు చేస్తూ గ్రాండ్‌గా టైటిల్ గ్లింప్స్‌ను మేకర్స్ విడుదల చేశారు. కెవిఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నారాయణ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రానికి మ్యూజిక్ సెన్సేషన్ థమన్ ఎనర్జిటిక్ సంగీతాన్ని అందిస్తున్నారు. విడుదలైన గ్లింప్స్ విషయానికి వెళితే.. ఆక్వా రంగానికి చెందిన 'కె. సత్యం' అనే సూపర్‌వైజర్‌గా చిరంజీవి ఎంట్రీ ఇచ్చే సన్నివేశంతో వీడియో ప్రారంభమవుతుంది. చెన్నై టీమ్‌తో ఫోన్‌లో మాట్లాడుతూ లోడ్ సకాలంలో చేరుతుందని భరోసా ఇవ్వడం, పండుగ టార్గెట్ పేరుతో సునీల్ అడిగిన లీవ్ తిరస్కరించడం లాంటి నేచురల్ సీన్స్‌తో కథపై ఆసక్తి పెరుగుతుంది. గెటప్ శ్రీను విసిరిన స్కూటర్ కీస్ నీటిలో పడిపోగా, ఓ కుక్క తెచ్చిన రిమోట్ మాగ్నెట్ సాయంతో వాటిని తీసే క్రమంలో లోపలి నుంచి తుపాకులు బయటపడడం ఊహించని ట్విస్ట్ ఇస్తుంది.

ఓటీటీలో 'కాటాలన్'..



మలయాళంలో తెరకెక్కిన యాక్షన్ థ్రిల్లర్ చిత్రం 'కాటాలన్'. ఇందులో ఆంటోనీవర్గీస్, సునీల్, దుషారా విజయన్, కబీర్ దుహాన్ సింగ్, జగదీష్ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. పాల్ జార్జ్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రాన్ని షరీఫ్ ముహమ్మద్ నిర్మించారు. రవి బస్రూర్, అజనీష్ లోకనాథ్ సంగీతం అందించారు.

ఈ ఏడాది ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'కాటాలన్' తాజాగా ఓటీటీలోకి ఎంట్రీ ఇచ్చింది.

ప్రముఖ ఓటీటీ వేదిక 'మనోరమా మ్యాక్స్‌లో' ఈ సినిమా స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి వచ్చింది. మలయాళంతో పాటు తమిళం, కన్నడ భాషల్లోనూ ఈ చిత్రాన్ని ఓటీటీలో అందుబాటులోకి తీసుకువచ్చారు. యాక్షన్, క్రైమ్ అంశాలతో తెరకెక్కిన 'కాటాలన్' బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సొంతం చేసుకుంది.

నచ్చకపోతే డబ్బులు వాపస్



రాజేంద్ర ప్రసాద్ ప్రధాన పాత్రలో నటిస్తున్న సినిమా 'పాంచాలి పంచభర్తృక'. దర్శకుడు గంగ సప్తశిఖర. రాయల్ థ్రోన్ ప్రొడక్షన్స్, ఓం సాయిరాం ఆర్ట్స్ బ్యానర్స్ పై వెంకట్ దుగ్గిరెడ్డి (యూఎస్ఏ), రాజ్ పవన్ శ్రీకాంత్ సెట్టివారి, సాయినాథ్ మణ్యం నిర్మించారు. ఈ నెల 14న ఈ సినిమా థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. ఈ నేపథ్యంలో ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ ఘనంగా నిర్వహించారు. డైరెక్టర్ గంగ సప్తశిఖర మాట్లా డుతూ,'మా సినిమా ఆద్యంతం మిమ్మల్ని ఎంటర్ టైన్ చేస్తుంది. దర్శకుడు గంగ సప్తశిఖర. రాయల్ థ్రోన్ ప్రొడక్షన్స్, ఓం సాయిరాం ఆర్ట్స్ బ్యానర్స్ పై వెంకట్ దుగ్గిరెడ్డి (యూఎస్ఏ), రాజ్ పవన్ శ్రీకాంత్ సెట్టివారి, సాయినాథ్ మణ్యం నిర్మించారు. ఈ నెల 14న ఈ సినిమా థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది.

Edited, Printed, Published & Owned by PUSALA SRINIVAS, Printed at D.K. Publications,2-3-691/1/A CPL Main Road, Amberpet, Hyderabad and Published # Do.No. 2-2-1075/20/E/1, Opp. Bathukammakunta, Bagh Amberpet, Hyderabad - 13. Editor : PUSALA SRINIVAS, RNI. NO. APTEL/2008/26737. Cell: 9603754136, 9949653944 E-mail: dkchaatimpu80@gmail.com